పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 159 మంగళవారం 24-3-2026 పేజీలు 12 వెల 5/-

### తమిళనాడులో ఎన్డీయే సీట్ల

## ఒప్పందం ఖరారు

**178 స్థానాల్లో అన్నాడీఎంకే, 27 స్థానాల్లో బీజేపీ పోటీ**



**చెన్నై మార్చి 23 మీడియా టుడే**

త్వరలో జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సీట్ల ఒప్పందాన్ని ఎన్డీయే ఖరారు చేసింది. మొత్తం 234 స్థానాలకు గాను 178 స్థానాల్లో అన్నాడీఎంకే, 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనున్నాయి. కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలైన అన్బుమణి రామదాస్ నేతృత్వంలోని పీఎంకేకు 18, టీటీవీ దినకరన్‌కు చెందిన ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. కాగా, ఎన్డీయే కూటమిలో అంతర్గత చర్చలు సజావుగా సాగాయని అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఈపీఎస్) తెలిపారు. సీట్ల కేటాయింపులు అధికారికంగా ఖరారయ్యాయని చెప్పారు. ఇతర పార్టీలతో చర్చలు కొనసాగుతున్నాయని, వారికి కేటాయించే సీట్ల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. ఎన్డీయేను 'విజయ కూటమి'గా ఆయన అభివర్ణించారు. అన్ని సీట్లలో విజయం సాధించి, ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు డీఎంకే-కాంగ్రెస్ కూటమిని తిరస్కరిస్తారని బీజేపీ తమిళనాడు ఇన్‌చార్జ్, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. మహారాష్ట్ర, హర్యానా, బీహార్, ఢిల్లీలో మాదిరిగానే తమిళనాడు ఓటర్లు ఎన్డీయేను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమిళనాడును అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టిన దుష్ట శక్తి అయిన డీఎంకే, దాని భాగస్వాములకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

## మూసీ ప్రక్షాళనపై

# సబ్ కమిటీ

### భట్టి, పొన్నం, శ్రీధర్‌బాబుతో ఏర్పాటు చేస్తాం..

### ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇవ్వొచ్చు



- **ప్రాజెక్టును అడ్డుకోవడం మానుకోవాలి**
- **బీఆర్ఎస్ ప్రారంభించి వదిలేస్తే..మేం ముందుకు తీసుకెళుతున్నాం**
- **శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 23 మీడియా టుడే**

మూసీ ప్రక్షాళనపై క్యాబినెట్ సబ్ కమిటీ వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుతో ఏర్పాటు చేయనున్న ఈ కమిటీకి.. ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని సూచించారు. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని, దీనిపై వారికి ఉన్న అభ్యంతరాలేంటని ప్రశ్నించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం శాసనమండలిలో ముఖ్యమంత్రి మాట్లాడారు. మూసీ రివర్ డెవలమెంట్ కార్పొరేషన్‌ను ప్రారంభించింది తామేనని చెప్పుకొనే బీఆర్ఎస్.. ఇప్పుడు ఆపాలని ఎందుకు ప్రయత్నిస్తోందని నిలదీశారు. "మీరు ప్రారంభించి వదిలేస్తే.. మేం ముందుకు తీసుకెళుతున్నాం. ఆపాలని కాకుండా ముందుకు తీసుకెళ్లడానికి సలహాలు ఇవ్వాలి. 50 మీటర్ల బఫర్ జోన్ పరిధిని నిర్ణయించింది కూడా మీరే. దీనిపై అభ్యంతరాలు తెలపాలని సమావేశానికి ఆహ్వానిస్తే.. రాలేదు. ఆన్‌లైన్‌లో వివరాలు చూసి అయినా సలహాలిస్తారనుకుంటే.. అదీ చేయలేదు" అని సీఎం అన్నారు. తనకు సూచనలు ఇవ్వడం వారికి ఇబ్బంది అనుకుంటే.. క్యాబినెట్ సబ్ కమిటీ ఇవ్వవచ్చన్నారు. కలుషిత మూసీ జలాల వల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులు ఎదుర్కొనే సమస్యలను కళ్లారా చూసిన వారెవరైనా ఈ ప్రాజెక్టుకు అడ్డు చెప్పరని వ్యాఖ్యానించారు. ఇకనైనా ప్రాజెక్టును ఆపాలన్న ఆలోచన నుంచి బయటకు రావాలని, రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టాలని సూచించారు. మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వారెవరినీ నిరాశ్రయులను చేయబోమని, మెరుగైన వసతులతో పునరావాసం కల్పిస్తామని తెలిపారు. ఎవరూ రాజకీయ పార్టీల ఉచ్చులో పడొద్దన్నారు. రాజకీయ పార్టీలు కూడా ప్రజల్లో అపోహలు సృష్టించవద్దని, అభివృద్ధికి అడ్డుపడవద్దని కోరారు. ఏ రాష్ట్రం ప్రగతి అయినా ఆ రాష్ట్రంలో ఉన్న నగరాల నిర్మాణం, నిర్వహణ, ఆ రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులను బట్టి నిర్ణయిస్తారని సీఎం రేవంత్ అన్నారు. దేశంలో ఎన్నో నగరాలున్నా.. ప్రధానంగా ఐదు నగరాల గురించి మాత్రమే చర్చించుకుంటామని, అందులో పొలిటికల్ రాజధానిగా ఢిల్లీ, ఫైనాన్షియల్ రాజధానిగా ముంబై, ఐటీ రాజధానిగా బెంగళూరు, తయారీ రంగ రాజధానిగా చెన్నై, ఫార్మా రాజధా నిగా హైదరాబాద్ నగరాల గురించి చర్చించుకుంటామని పేర్కొన్నారు. "ఢిల్లీలో కాలుష్యం కారణంగా స్కూళ్లకు, ఆఫీసులకు సెలవులు ఇస్తున్నారు. పరిశ్రమలను మూసేస్తున్నారు. నగరంలో తిరిగే వాహనాలకు నిబంధనలు తెస్తున్నారు. ముంబైలో వర్షాలు వేస్త కదల్లేని పరిస్థితి.. బెంగళూరులో విపరీతమైన ట్రాఫిక్. చెన్నైకి వెళ్తే పడవల్లో తిరగాల్సిన పరిస్థితి. కానీ, హైదరాబాద్ రాక్స్ అండ్ లేక్స్ సిటీ. కులీ కుతుబ్‌షాహీలు, నిజాంలు, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ నగరాన్ని నిర్మించి, విస్తరించి చారిత్రక నగరంగా తీర్చిదిద్దారు. హైదరాబాద్‌ను ఓల్డ్ సిటీ అని మనం చెప్పుకొంటున్నాం. కానీ, అది ఒరిజినల్ సిటీ. చార్మినార్, గుల్జార్ హౌస్, సాలార్‌జంగ్ మ్యూజియం, ఉస్మానియా హాస్పిటల్, మనం ఉన్న శాసనమండలి, ఇంకా ఎన్నో చారిత్రక కట్టడాలు నగరంలో ఉన్నాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

### ఇరాన్‌లోని 'గౌరవనీయ వ్యక్తి'తో

## చర్చలు జరుపుతున్నాం: ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 23 మీడియా టుడే**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో తాము రహస్యంగా చర్చలు జరుపుతున్నామని, ఆ దేశంలోని ఒక 'గౌరవనీయ వ్యక్తి'తో నేరుగా మాట్లాడుతున్నామని వెల్లడించారు. అయితే, ఆ వ్యక్తి కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కాదని చెప్పారు. అసలు ఆయన బతికున్నాడో లేడో కూడా తమకు తెలియదంటూ వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో తన అధికారిక విమానం 'ఎయిర్ ఫోర్స్ వన్' ఎక్కే ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌తో యుద్ధానికి ముగింపు పలికే ఒక ఒప్పందం కుదిరేందుకు బలమైన అవకాశం ఉందని ట్రంప్ తెలిపారు. ఈ ఒప్పందం కోసం ఇరు దేశాల మధ్య 15 అంశాలపై చర్చలు జరుగుతున్నాయని, ఇందులో ఇరాన్ అణు ఆయుధాలను పూర్తిగా వదులుకోవడం తమ మొదటి మూడు ప్రాధాన్యతలలో ఒకటిగా ఉందని ఆయన వివరించారు. "ఒప్పందానికి చాలా బలమైన అవకాశం ఉంది, కానీ దేనికీ గ్యారెంటీ లేదు. ఇరు పక్షాల మధ్య చాలా అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది" అని అన్నారు. ఈ చర్చల్లో తన సలహాదారు స్టీవ్ విట్కాఫ్, అల్లుడు జారెడ్ కుష్నర్ కూడా పాలుపంచుకుంటున్నారని తెలిపారు. ఈ చర్చల కోసం ఇరానే తమను సంప్రదించిందని, తాము కాదని ట్రంప్ స్పష్టం చేశారు. "సుమారు 10 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాన్ని పేల్చివేయడానికి మేము సిద్ధమయ్యాం. కానీ చివరి నిమిషంలో వారే ఫోన్ చేసి డీల్ కోరారు. మేం కూడా ఒప్పందానికి సిద్ధంగా ఉన్నాం. కానీ అది మంచి ఒప్పందమై ఉండాలి. ఇకపై యుద్ధాలు, అణు ఆయుధాలు ఉండకూడదు. ఒప్పందం కుదిరితే ఇరాన్ వద్ద ఉన్న యురేనియం మేం తీసుకుంటాం" అని ట్రంప్ అన్నారు. చర్చల పురోగతిని చూసేందుకు ఇరాన్‌పై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. "ఈ ఐదు రోజుల్లో చర్చలు సఫలమైతే అంతా సర్దుకుంటుంది. లేదంటే, మా పని మేం చేసుకుంటూ బాంబులు వేస్తూనే ఉంటాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ ఒప్పందం గనుక కార్యరూపం దాల్చితే, అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు బాగా పడిపోతాయని అన్నారు. మధ్యప్రాచ్యంలోని తమ భాగస్వామ్య దేశాల ప్రయోజనాలను కూడా ఈ చర్చల్లో దృష్టిలో ఉంచుకున్నామని ట్రంప్ పేర్కొన్నారు.




# పెట్టుబడులకు ఏపీ బెస్ట్!

**- 20 నెలల్లో రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులు - వచ్చే మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగాలు**

**- ఆంధ్రుల హక్కు నినాదంతో 'విశాఖ ఉక్కు' - 'మిట్టల్' స్టీల్ పరిశ్రమ శంకుస్థాపనలో చంద్రబాబు**


**నక్కపల్లి, మార్చి 23 మీడియా టుడే**

ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటుతో ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ సత్తాను చాటి చెప్పామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్రలో చరిత్ర తిరగరాయబోతున్నామని చెప్పారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చందనాడ పంచాయతీ శివారు పాటిమీద గ్రామంలో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఏఎం (ఆర్సెలార్ మిట్టల్)/ఎన్ఎస్ (నిప్పన్ స్టీల్) ఇండియా గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్‌ప్లాంట్‌కు సోమవారం సాయంత్రం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. 'చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా. పెట్టుబడులకు సరైన గమ్యస్థానం ఏపీ' అని సగర్వంగా ప్రకటించారు. ఆంధ్రుల హక్కు నినాదంతో గతంలో విశాఖలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటుచేసుకున్నామని, ఇప్పుడు అడగకుండానే విశాఖ స్టీల్‌ప్లాంట్ కంటే పెద్ద పరిశ్రమ నక్కపల్లికి వస్తోందంటే ఈ ప్రాంత ప్రజల అదృష్టమనే చెప్పాలని వ్యాఖ్యానించారు. ఈ రెండు కర్మాగారాలూ దేశ ఉక్కు రంగంలో రాష్ట్రాన్ని మరింత ఉన్నత స్థానంలో నిలబెడతాయన్నారు. ఈ ప్లాంటు ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలను అందించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన తెచ్చిన మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రానికి ఈ పరిశ్రమ వచ్చిందన్నారు. 'ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను పూర్తిచేశామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై 20 నెలలు కావస్తోందని.. ఇప్పటికే రూ. 20.35 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఇవన్నీ పూర్తయితే రానున్న మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చామని, ఇచ్చిన హామీ మేరకు పాలన సాగిస్తున్నామని తెలిపారు. 5,465 ఎకరాల్లో ఏర్పాటుచేస్తున్న కొత్త ఉక్కు పరిశ్రమతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. దీనిని రెండు దశల్లో పూర్తిచేస్తాం. తొలి దశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు (ఎంఎంటీపీఏ), రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తాం. నక్కపల్లిలో ఏర్పాటుచేస్తున్నది స్టీల్‌ప్లాంట్ మాత్రమే కాదు. స్టీల్ సిటీకి పునాది. ప్లాంట్‌తో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టు కూడా రానుంది. రూ. 11,192 కోట్ల పెట్టుబడితో 316 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేయనున్నారు. దీనివల్ల ఆరు వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. స్టీల్‌ప్లాంట్ పనులు వేగవంతంగా పూర్తి చేస్తారు. 2028 డిసెంబరు నాటికి కోల్డ్ రోల్డ్ ఉక్కు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. 2031 జూన్ నాటికి ఫస్ట్ బ్లాస్ట్ ఫర్నేస్ అందుబాటులోకి వస్తుంది. అదే ఏడాది డిసెంబరు నాటికి రెండో బ్లాస్ ఫర్నేస్ ఫేజ్-1 కూడా పూర్తవుతుంది. జాతీయ రహదారి నుంచి ఈ పరిశ్రమకు నాలుగు లైన్ల రహదారి నిర్మించడంతోపాటు నీళ్లు అందిస్తాం. విద్యుత్ సదుపాయమూ కల్పిస్తాం. స్టీల్‌ప్లాంట్‌కు కావలసిన ఐరన్ ఓర్‌ను పైప్‌లైన్ ద్వారా తీసుకొస్తారు. సంబంధిత శాఖకు ఈ మేరకు ఆదేశాలిచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు. భూములు, లాజిస్టిక్స్, నిపుణులు, మానవ వనరులు ఏపీ సొంతం. ఈ స్థాయిలో వనరులు ఎక్కడా లేవు. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకు, డ్రోన్లు నుంచి ఏఐ టెక్నాలజీ వరకు అన్ని రంగాల్లోనూ రాష్ట్రానికి అద్భుత అవకాశాలు ఉన్నాయి. గ్లోబల్ లీడర్స్‌కు నేనొక పిలుపిస్తున్నాను. కొత్త ఆలోచనలతో రాష్ట్రానికి రండి సంపద సృష్టించి వ్యాపారాలను విజయవంతం చేసుకోవడం ద్వారా రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వండి. యువత వినూత్న ఆలోచనలతో వ్యాపారాలు ప్రారంభించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం. విశాఖ ప్రాంతానికి అద్భుతమైన భవిష్యత్ ఉంది. తీర ప్రాంతం, టూరిజం, డేటా సెంటర్లు, ఉక్కు పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, నాలెడ్జ్ ఎకానమీ, ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రపంచ స్థాయి నగరంగా మార్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. విశాఖకు ఇప్పటికే అనేక కంపెనీలు వచ్చాయి. ఇప్పుడు స్టీల్ సిటీకి పునాది రాయి వేశాం. పక్కనే అల్యూమినియం పరిశ్రమ కూడా రానుందన్నారు.

### అర్ధరాత్రి వరకు ఇక్కడే ఉంటాం..

## ఆయన రావాల్సిందే

**తెలంగాణ ఫైనాన్స్ సెక్రటరీపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం**



**హైదరాబాద్, మార్చి 23 మీడియా టుడే**

తెలంగాణ ఆర్థిక శాఖ కార్యదర్శిపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలంటూ ఏడాది క్రితమే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని అమలు చేయకపోవడాన్ని న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు సోమవారం వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని గతంలోనే ఆదేశించినా, ఫైనాన్స్ సెక్రటరీ కోర్టుకు రాకపోవడంపై ధర్మాసనం నిప్పులు చెరిగింది. అసెంబ్లీ సమావేశాల కారణంగా ఆయన హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది వివరణ ఇవ్వగా, హైకోర్టు దానిని ఏమాత్రం అంగీకరించలేదు. "అసెంబ్లీ సమావేశాలు ఉంటాయని కార్యదర్శికి ముందే తెలుసు కదా? మరి ముందే న్యాయస్థానం అనుమతి ఎందుకు తీసుకోలేదు?" అని ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైకోర్టు చేసిన వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. "వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చే ప్రసక్తే లేదు. మేము ఈ రోజు అర్ధరాత్రి వరకు కోర్టు హాలులోనే ఉంటాం... ఆయన ఎట్టి పరిస్థితుల్లోనూ హాజరు కావాల్సిందే" అని స్పష్టం చేసింది. కోర్టు ధిక్కరణ నోటీసులు ఇచ్చి ఆరు నెలలు గడిచినా బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమని, ఈ కాలంలోనే తమకు రావాల్సిన డబ్బులు అందక పదుల సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు మరణించారన్న వార్తలు రావడం బాధాకరమని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది. న్యాయస్థాన ఆదేశాలను ధిక్కరించే అంశాలను ఏమాత్రం ఉపేక్షించబోమని, చట్టం అందరికీ సమానమేనని హైకోర్టు ఈ సందర్భంగా గట్టిగా హెచ్చరించింది.

## 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉంది: ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ: మార్చి 23 మీడియా టుడే**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ఇవాళ ప్రధాని మోదీ(గ్రావీ వీశీసఱ) లోక్‌సభలో మాట్లాడారు. దౌత్యం, చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ ప్రయత్నిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో పశ్చిమాసియా పరిస్థితులు ఆందోళనకరంగా మారిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలసంధిని మూసివేయడంతో చమురు సమస్యలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ప్రసంగంలో పలు అంశాలను ప్రస్తావించారు. ఈ యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాన్నాళ్లు ప్రభావం చూపనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ పరిస్థితులను ఎదుర్కోనేందుకు సిద్దంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

**బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగతి సుధాకర్**




**నేలకొండపల్లి మార్చి 23 మీడియా టుడే**

భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు పాగతి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీముట్టడికార్యక్రమానికి సోమవారం హైదరాబాద్ వెళ్తున్న భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల నాయకులను నేలకొండపల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు .ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు అమలుకి సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సుధాకర్ తీవ్రంగా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల ఉసిరి పోసుకుంటుందని. పేద ప్రజల బతుకులను ఆగం చేస్తూ. భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్ధకం చేస్తుందని. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమిషన్ల పాలనను నిలదీస్తూ.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గోవిందరావు.బాజా రామకృష్ణ. బిజెపి సీనియర్ నాయకుడు భవనాసి దుర్గారావు. నేలకొండపల్లి మండల భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్ష, కార్యదర్శులు తంగేళ్ల సతీష్, జల్లా సురేష్,గిరిజన మోర్చా అధ్యక్ష,కార్యదర్శిలు తేజావత్ నాగరాజు. మూడు రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టసత్యనారాయణ. ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు. దళిత మోర్చా నేలకొండపల్లి మండల అధ్యక్షుడు కొదమగుండ్ల స్వామి దాసు. బిజెపి నాయకులు గెల్లా చక్రపాణి.బానోత్ శ్రీను.తొగటి నాగ చారి, మండల సోషల్. మీడియాకన్వీనర్.కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపియువ మోర్చా. బిజెపి పార్టీఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**నేలకొండపల్లి మార్చి 23 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల బిజెపి యువమోర్చా. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్ వర్ధంతినిఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగల లాడించిన భగత్ సింగ్ లాంటి స్వతంత్ర పోరాట యోధులకునివాళు ల ర్పించారు.యువతి యువకులు ఈ సమాజంలో జరుగుతున్న అనేక మార్పులకు అనుగుణంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు మల్ల పోయిన గోవిందరావు. బాజా రామకృష్ణ. యువ మోర్చా మండల అధ్యక్ష కార్యదర్శులు తంగేళ్ల సతీష్.జల్లా సురేష్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పొట్ట సత్యనారాయణ.గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు తేజావత్ నాగరాజు.



నేలకొండపల్లి మండలం దళిత మోర్చా అధ్యక్షుడు కొదమగుండ్ల స్వామి దాసు. ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల సూరిబాబు. పార్టీ సీనియర్ నాయకుడు భవనాసి దుర్గారావు. నాయకులు గెల్లా చక్రపాణి. బానోత్ శ్రీనివాస్. మూడు రమేష్.తొగటి నాగచారి. సోషల్ మీడియా ఇన్చార్జ్ కందరబోయిన గోపి. పి దివాకర్. మరియు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్

**ప్రజాస్వామ్యాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం - ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి**




**మానకొండూర్ మార్చి 23(మీడియా టుడే)**

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు నేతృత్వంలో చలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునివ్వగా ఇట్టి కార్యక్రమానికి వెళ్లకుండా బిజెపి మానకొండూరు మండల నాయకులను అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేసి మానకొండూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి మరియు బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి మాట్లాడుతూ.. అవినీతి, అరాచక, కమిషన్ల పాలన కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారు అసెంబ్లీ ముట్టడి కి పిలుపునివ్వగా కార్యక్రమానికి వెళ్లకుండా అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, ఓబిసి మోర్చా జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, మండల ఉపాధ్యక్షులు శీలం కుమార్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు వార్డ్ మెంబర్ భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఎస్సీ మోర్చ మండల ప్రధానకార్యదర్శి కోంద్ర సురేష్ కుమార్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కొంద్ర వరప్రసాద్ వెగురుపల్లి 7వ వార్డ్ మెంబర్ రాపాక అశోక్, సాయవేణి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం అధ్వర్యంలో వీరులకు ఘన నివాళులు

**మందమర్రి / మీడియా టుడే మార్చి 23 2026:**




మందమర్రి భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాధ మృతదేహాలకు అంత్రక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50 వేలకు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతులు, అక్రమాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..

## విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 23, 2026:**

10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిమిత్తం జిల్లాలో 48 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర నిమిత్తం అవసరమైన మందులు, వైద్య సిబ్బంది నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మందమర్రి మీడియా టుడే మార్చి 23 2026:**

షాహిద్ భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మందమర్రిబ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల వారి బృందం ద్వారా మందమరిలోని మదర్ తెరిసా హైస్కూల్లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జనరల్ సెక్రెటరీ తుమ్మల.రాజారెడ్డి మరియు డీజీఎం పర్సనల్ అశోక్ , సలహదారు ఎస్.నాగరాజు గోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్ , అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి బ్రాంచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అదే కాకుండా అన్ని గనుల నుంచి సిఐటియు నాయకులు మరియు యువకులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మందమరి డివిజన్ బ్రాంచ్ కమిటీ తరఫున విప్లవ వందనాలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పర్సనల్ మేనేజర్ డీజీఎం పర్సనల్ అశోక్ గారు మాట్లాడుతూ సిఐటియు నాయకులు ఇలాంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఇలాంటి రక్తదాన శిబిరాలకు సింగరేణి యాజమాన్యం కూడా ఎల్లవేళలా తమ వంతు సహకారం అందిస్తుందని సింగరేణి తరపున కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జనరల్ సెక్రెటరీ తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే స్వాతంత్రకాంక్షతో బ్రిటిష్ పాలకులను గడగడలాడించి వెన్నులో వణుకు పుట్టించిన భగత్ సింగ్ ను ఉరి తీయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన దినోత్సవం జరుపుకున్నారని ఈ రోజున సిఐటియు రాష్ట్ర కమిటీ అన్ని జిల్లాల్లోనూ వివిధ రకాల కార్యక్రమాలు రక్తదానాలు కాగడాల ప్రదర్శన క్విజ్ పోటీల వంటివి నిర్వహిస్తున్నారని అందులో రక్తహీనతతో బాధపడే ప్రజలను కాపాడే విధంగా చేసిన ప్రయత్నం విజయవంతమైందని అన్నారు. అనంతరం తల సేమియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కాసర్ల. శ్రీనివాస్ మాట్లాడుతూ సుమారు జిల్లాలో 800 కు పైగా తల సేమియా బాధితులు ఉన్నారని వారి కోసం జిల్లా అంతట చేస్తున్న రక్తదాన శిబిరాలకు యాజమాన్య సహకారంతో పాటు యూనియన్ సహకారము మరియు ఎన్జీవో భువనేశ్వరి గారు తమ యొక్క మదర్ థెరీసా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో తమ వంతు సహకారం అందించడం చాలా అభినందనీయమన్నారు. ఈరోజు ఈ యొక్క కార్యక్రమంలో సుమారు కార్మికులు కార్మికేతరులు 100 వరకు పాల్గొన్నారు. ఎన్జీవో భువనేశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా రక్తదానం చేయాలని దాని వలన వారికి మళ్ళీ కొత్త రక్తం రావడం కాక ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కూడా ఉంటాయన్నారు. బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ ల రక్తదానం చేసిన వారి యొక్క కుటుంబాలు ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

## డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్‌కు ఘనంగా సన్మానం



**మందమర్రి మీడియా టుడే మార్చి 23 2026:**

మందమర్రి మండలం వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి ఆధ్వర్యంలో మంచిర్యాల డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పుల్లూరి లక్ష్మణ్ ను మందమర్రి పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులుచెన్నూరు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నిరటి వెంకటేష్, మందమర్రి మండలం సెక్రెటరీ సయ్యద్ సహజ్, మూడరపు శేఖర్, చిప్పకుర్తి శశిధర్ , ధనక్ సూరజ్ , ధనక్ రాజేష్ ,గజలనరేష్, రామసాని సురేందర్ , చలుమల మహేష్, పెది అక్షయ్ జక్కుల తిరుపతి పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన - కలెక్టర్ మను చౌదరి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 23**



జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహాణను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. సోమవారం శామీర్ పేట్ మండలం హాకీంపేట్ లోని తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల నిర్వహాణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పరీక్షలు సజావుగా నిర్వహించేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్షలు జరుగుతున్న తరగతి గదులలో తిరిగి విద్యార్థులు పరీక్ష వ్రాయడాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మంచినీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ఉన్నాయా అని జిల్లా విద్యా శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం ఎంత మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు ఉన్నారని, అందులో గైరుహాజరు ఎంతమంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ కుమారి, శామీర్ పేట్ మండల తహాసీల్దారు సుచరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సి పరిక్షా కేంద్రం అనుమతి ఒక చోట నిర్వహణ మరో చోట

**అధికారులకు సమాచారం ఇవ్వకుండా పరీక్షా కేంద్రాన్ని మార్చిన నిర్వాహకులు**

**షోకాజ్ నోటీసు జారీ చేసిన డి ఈ వో**




**జగిత్యాల మీడియా టుడే - మార్చ్ 23**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐ సిఐసి ఐ బ్యాంకు సమీపంలో గల ఓ ప్రైవేటు పాఠశాలను ఎస్సెస్సి పరీక్షా కేంద్రానికి కేటాయించారు. అయితే సెంటర్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభయాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలోని ఓ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ తతంగం గత కొద్ది సంవత్సరాలుగా కొనసాగుతున్నట్టు సమాచారం కాగా సోమవారం విషయం బయటికి పొక్కడంతో అధికారులు అప్రమతం అయ్యారు. అర్బన్ ఎం ఈ వో పరీక్షా కేంద్రాన్ని విజిట్ చేసి విద్యార్థుల సౌకర్యార్థం సెంటర్ మార్చినట్టు సమాధానం ఇచ్చినట్టు తెలిసింది. ఈ విషయమై డి ఈ వో ను వివరణ కోరగా ఎస్సెస్సి పరీక్షా కేంద్రం అనుమతి ఒక చోట, నిర్వహణ మరో చోట ఉండరాదన్నారు. సెంటర్ నిర్వాహకులకు షో కాజ్ నోటీసు జారీ చేశామని, వారు ఇచ్చే సమాచారాన్ని బట్టి చర్యలు తీసుకుంటామన్నారు

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం గ్రీవెన్స్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ, మార్చి 23 (మీడియా టుడే)**



జిల్లా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది ప్రజలు తమ వ్యక్తిగత, ఆర్థిక, భూ సంబంధిత సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రతి ఒక్కరి ఫిర్యాదును విని, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలని తెలిపారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: మార్చ్ 23**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ చంద్రావతిలతో కలిసి అదనపు కలెక్టరు (163) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (58) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెను వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఫీజులను విడుదల చేయాలి

**- మల్యాల రాకేష్ ABVP -పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని నిరసిస్తూ జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో మహా ధర్నా**

**విద్యార్థిఆ నాయకులను విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు**

**జగిత్యాల మీడియా టుడే మార్చ్ 23**



ఈ సందర్భంగా రాష్ట్ర కార్య సమితి సభ్యులు మల్యాల రాకేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందే విద్యార్థుల ఓట్లతో ఆనాడు ఎన్నికల ప్రచార సమయంలో ఆకాశమే హద్దుగా హామీలను ఇచ్చారు విద్యార్థి వ్యతిరేక పాలనను నేడు అమలు పరుస్తున్నారు. పేద బడుగు బలహీన విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను పెండింగ్లో ఉంచి ఇష్టానుసారంగా ఫీజులు దండుకుంటూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని ఆరోపించారు. స్కాలర్షిప్ సకాలంలో రాని కారణంగా డిగ్రీ మరియు పీజీ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు యూనివర్సిటీలలో సైతం విద్యార్థుల దగ్గర నుండే ఫీజులు వసూలు చేసే దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చిందని, విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందని ఎమ్మెల్యేలు మంత్రులు మాట్లాడిన మాటలు అన్నీ బూటకపూ మాటలేనని ఎద్దేవా చేశారు. విద్యారంగా ప్రమాణాలను పూర్తిగా ఖూనీ చేస్తూ కార్పొరేట్ వ్యవస్థను నిర్మించే విధంగా రేవంతన్న పాలన కొనసాగుతుందని తెలిపారు.ఇది ప్రజా పాలన కాదు కబంధ హస్తాల్లో చిక్కుకుపోయిన విద్యార్థి జీవితాలను పైకి తీయలేని కార్పొరేట్ కమిషన్ల పాలనని అన్నారు. నేడు అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్లో సైతం విద్యారంగాన్ని చిన్న చూపు చూస్తూ కేవలం 8 శాతం నిధులు కేటాయించడం సిగ్గుచేటని అలాగే కనీసం జాబ్ క్యాలెండర్ మీద కొత్త కోర్సులకు సంబంధించిన విషయంలో స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ గురించి బట్టి విక్రమార్క గారు మాట్లాడకపోవడం యావత్ విద్యార్థి లోకమంతా భయాందోళనలో నెట్టివేసింది. ఇకనైనా అసెంబ్లీలో విద్యారంగంపై చర్చించి సకాలంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే విధంగా విద్యా వ్యవస్థను గాడిన పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుందారపు రాజు,రాపాక నిఖిల్, కార్యకర్తలు విశ్వ ప్రవీణ్ సౌమ్య కావ్య గంగా శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా నివాళులు

### సామ్రాజ్యవాద వ్యతిరేక దినంగా పాటిద్దాం: ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.**

నర్సంపేట పట్టణ లో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడం మల్లేశం పాల్గొని మాట్లాడారు.ఆయన మాట్లాడుతూ, భారతదేశాన్ని సుమారు 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పాలించి దేశ సంపదను దోచుకెళ్లారని అన్నారు. రైతులు, కార్మికులు, ఆదివాసీలు, విద్యార్థులు, యువజనులు, మహిళలు చేసిన పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం సాధ్యమైందని తెలిపారు.భగత్ సింగ్ మరియు అతని సహచరులు రాజగురు, సుఖదేవ్‌లను 1931 మార్చి 23న బ్రిటిష్ పాలకులు ఉరిశిక్ష విధించి హతమార్చారని, అప్పటి నుండి వారు యువతకు ప్రేరణగా నిలుస్తున్నారని చెప్పారు.అదే సమయంలో, స్వాతంత్ర్యం అనంతరం కూడా పాలకులు అమలు చేస్తున్న విధానాల వల్ల వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు తీవ్ర సంక్షోభంలోకి వెళ్లాయని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం పెరుగుతోందని, ముఖ్యంగా ఉత్పత్తి రంగాల కంటే సేవా రంగాలకే ప్రాధాన్యం పెరిగిందని అన్నారు.1990 తర్వాత అమలైన ఆర్థిక సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల కారణంగా ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయాయని, ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదని ఆరోపించారు.వ్యవసాయ రంగంలో పెరిగిన ఖర్చులు, తగ్గిన సబ్సిడీలు రైతులను అప్పుల పాలయ్యేలా చేసి, అనేక ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలకు దారితీశాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేకపోవడంతో యువత పట్టణాలకు, విదేశాలకు వలసలు వెళ్తున్నారని చెప్పారు.పరిశ్రమలు మూతపడటం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, పెద్ద కార్పొరేట్ సంస్థలు యువశక్తిని దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు .యువతను నిజమైన సమస్యల నుండి దూరం చేయడానికి వినియోగ సంస్కృతి, మత భావాలు, మత్తు పదార్థాలు, సోషల్ మీడియా వంటి వాటిని ఉపయోగి స్తున్నారని అన్నారు. యువత ఈ పరిస్థితులను గుర్తించి అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అంతేకాక, అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న యుద్ధాలకు వ్యతిరేకంగా కూడా యువత ముందుకు రావాలని సూచించారు.చివరగా, భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల వంటి అమర వీరులకు నిజమైన నివాళి అర్పించాలంటే యువత సమాజ మార్పు కోసం పోరాడాలని మోడం మల్లేశం పిలుపునిచ్చారు.

# భూదాన్ భూముల కేసులో మరో నలుగురు కీలక నిందుతులు అరెస్ట్

### టౌన్ ఏసీపీ రమణమూర్తి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**




ఖమ్మం : అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి పై సి ఆర్. నం. 101/2026, యు/ఎస్ 111 (1) (అఅ), 318(4) ఆర్/డబ్ల్యు 3(5) ఆఫ్ బి ఎన్ ఎస్ 2023 క్రింద గతంలో ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసులో మరో నలుగురు కీలక నిందుతులైన 1.కల్తీ రామచంద్రయ్య 2. బాణాల లక్ష్మణ చారి 3. చిప్పనపల్లి వీరయ్య 4. కుంజా కృష్ణయ్య ను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఆయా కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. అదేవిదంగా ఈ కేసు లో ప్రధాన నిందుతులైన 1) పోలెబోయిన ముత్తయ్య, 2)బల్లి శ్రీనివాస్, 3)కొప్పెర వెంకన్న, 4)కొట్టే బసు,5) సంపంగి వెంకటాచలం, లను మెజిస్ట్రేట్ అనుమతి తో పోలీస్ కస్టడీపై తీసుకొచ్చి విచారించిన అనంతరం సోమవారం తిరిగి జ్యుడీషియల్ రిమాండుకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదహారు (16) మంది నిందుతులను అరెస్ట్ చేయడం జరిగిందని, నిందుతుల అక్రమ అస్తులను గుర్తించి వాటిని చట్ట ప్రకారంగా స్వాధీనం పర్చుకొనుటకు ప్రక్రియ కొనసాగుతుందని ఏసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# అక్షరం కదిలించింది,పొంగులేటి స్పందించారు

**పత్రికా కథనానికి మంత్రి మెరుపు స్పందన**

**దివ్యాంగ బాలుడి కుటుంబానికి 'డబుల్ బెడ్ రూమ్' ఇల్లు మంజూరు**

**గంటల వ్యవధిలోనే పట్టా అందజేత - పట్టాను అందజేసిన అర్బన్ ఎమ్మార్వో సైదులు**




మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : నిజమైన ప్రజా నాయకుడు అంటే ప్రజల కష్టాలను చూసి కరగడమే కాదు.. ఆ కష్టాన్ని తీర్చడంలో మెరుపు వేగం ప్రదర్శించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలానికి చెందిన ఓ నిరుపేద దివ్యాంగ బాలుడి కుటుంబం అద్దె ఇల్లు దొరకక పడుతున్న నరకయాతనపై ఓ పత్రికలో ప్రచురితమైన కథనం మంత్రిని తీవ్రంగా కలచివేసింది. వార్త చూసిన నిమిషాల వ్యవధిలోనే ఆయన యంత్రాంగాన్ని పరుగులు తీయించి, ఆ కుటుంబానికి 'అభయహస్తం' అందించారు. అజయ్ దీనస్థితిపై చలించిన 'ప్రజాపక్షపాతి' మెదడు ఎదుగుదల లేక 18 ఏళ్లుగా మంచానికే పరిమితమైన కుమారుడు అజయ్‌ను సాకుతున్న రాయల రమేష్, సులోచన దంపతుల దీనస్థితిని వార్త కథనం ద్వారా తెలుసుకున్న మంత్రి పొంగులేటి... నిబంధనల సాకులు చెప్పి ఆ తల్లిదండ్రుల కన్నీటిని నిర్లక్ష్యం చేయొద్దు.. మానవత్వంతో ఆలోచించి వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయండని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మెరుపు వేగంతో 'పట్టా' మంజూరు సాధారణంగా ప్రభుత్వ ఫైలు కదిలేందుకు పట్టే కాలాన్ని పక్కనపెట్టి, మంత్రి పొంగులేటి తనదైన శైలిలో 'మెరుపు వేగంతో' నిర్ణయం తీసుకున్నారు. మంత్రి స్వయంగా పర్యవేక్షించడంతో రెవెన్యూ అధికారులు యుద్ధప్రాతిపదికన కదిలారు. మంత్రి ఆదేశించిన కొద్ది గంటల్లోనే అన్ని రకాల విచారణలు పూర్తి చేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తూ పట్టాను సిద్ధం చేశారు. స్థానిక అధికారులు స్వయంగా అజయ్ దంపతుల చేతికి అర్బన్ ఎమ్మార్వో సైదులు పట్టా అందజేశారు.ఏళ్ల వ్యధకు ముగింపు..లోకం మమ్మల్ని చూసి తలుపులు మూసుకున్నా, మా పొంగులేటి అన్న మా కోసం ఇంటి తలుపులు తెరిచారు" అని అజయ్ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి అందని గూడు, మంత్రి పొంగులేటి చేసిన ఒక్క ఫోన్ కాల్‌తో గంటల వ్యవధిలోనే సాకారం కావడం గమనార్హం. సమస్య ఏదైనా, అది తన దృష్టికి వస్తే పరిష్కారం అయ్యే వరకు నిద్రపోని మంత్రి పొంగులేటి 'ప్రజాపక్షపాత' వైఖరిపై జిల్లా వ్యాప్తంగా సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందచేసిన బిఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులు

మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నందు జరుగుతున్న గ్రీవెన్స్ డే లో జిల్లా అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం కన్వీనర్ బొమ్మెర రామ్మూర్తి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అమరవీరుల కుటుంబాలకు పెన్షన్ తదితర హామీలను మేనిఫెస్టోలో ప్రకటించి 26 నెలలు అవుతున్న ఇంకా ఉద్యమకారులపై తాత్సారం చేస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ,హైకోర్టు తీర్పు మేరకు తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ద్వారా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యమకారుల గోడును తెలియచేయగలరని అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన




సతీష్,మందడపు శంకర్రావు,సయ్యద్ బురాన్,ఆసిఫ్ పాషా,పునుకుల కోటేష్,నాగుల్ మీరా,మిట్టపల్లి రవి,దరిపల్లి వీరబాబు,జడల కళ్యాణ్, సోమందుల నాగరాజు,ఎలమందల కృష్ణ బాబు,గాజుల రవి,అశోక్ సింగ్,కొరివి ధనలక్ష్మి,గద్దల మరియా,గ్లోరీ,నారపోగు వెంకటేష్, భాగ్యలక్ష్మి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

**ప్రారంభించిన మంత్రి పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి,కౌన్సిలర్ బుర్ర మహేష్**





మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు శ్రీవారి నగర్ కాలనీ లో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిధుల నుండి సుమారు 8.60 లక్షలు నిధులతో ఏర్పాటుచేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ 7 వ వార్డు కౌన్సిలర్ శ్రీ బుర్ర మహేష్ ప్రారంభించారు. అనంతరం ఎదులాపురం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీవారి నగర్ బాధ్యులు ఎర్రమళ్ళ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో దయాకర్ రెడ్డి మహేష్ శ్రీనివాసరావు లు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీవారి నగర్ లో ఉన్న లోవోల్టేజీ సమస్య పరిష్కారం కై తక్షణమే స్పందించి నూతనంగా మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనివల్ల శ్రీవారు నగర్ లో నీ అన్ని కుటుంబాలకు విద్యుత్ లో ఓల్టేజీ స్టేజి సమస్య నేటి నుంచి తీరుతుందని అన్నారు. కాలనీలో ఉన్న రోడ్లను సిసి రోడ్లుగా త్వరలోనే మారుస్తామని రోడ్లు వేయిస్తామని అసంపూర్తిగా వదిలేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ లను మిగతా బజార్లకు ఏర్పాటుచేసి నీటి సమస్యను తీరుస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో నిరుపేదలైన వారికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను మంత్రి ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు కాలనీవాసులు అడిగిన వాకింగ్ ట్రాక్ను ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేస్తానని అన్నారు గతంలో ఈ కాలనీలో సుమారు 30 లక్షలతో సిసి రోడ్లు వేయించామని వరంగల్ ఎక్స్ రోడ్ నుండి గుర్రాలపాడు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డును వేయించామని అన్నారు.కాలనీవాసులందరూ ఐక్యంగా ఉండి సమిష్టిగా ప్రభుత్వం మంజూరు చేసే పథకాలను పొందాలని సూచించారు అనంతరం నూతనంగా గెలిచిన వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్ ని దయాకర్ రెడ్డి ని కాలనీవాసులందరూ కలిసి ఘనంగా శాలబాలతో సత్కరించి సన్మానించి మెమెంటోళ్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, తుమ్మల శివరామకృష్ణ, ప్రసాద్, ధనరాజ్, ఉండేటి కృష్ణ, శ్రీనివాస నాయుడు, కొండా రవికృష్ణ, మహమ్మద్ అలీ, అన్సారి ,తుడుం వెంకన్న ,మహబూబ్ జానీ ,కుంచం శ్రీనివాస బాబు ,ఊసకోయల శ్రీనివాసరావు ,ఎం వినోద్ ,భానుమూర్తి, సంతోష్ ,కోన పరుశురాం, వేణుగోపాల చారి ,జె వి వి ప్రసాద్ రావు, ఆనందచారి ,సూరిబాబు, కే కృష్ణ క్రాంతి కుమార్, రామకృష్ణ, బుచ్చిరెడ్డి ,తిరుపతిరావు, దయానంద్, మాధవరావు, షాజిద్దీన్, రచ్చ రమాదేవి, వి జ్యోతి , భూలక్ష్మి, కవిత ,వరలక్ష్మి ,ఉమా ,సీతమ్మ, జ్యోతి, హిమబిందు, వాణి ,మయూరి, అరుణ, లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, మార్చి 23 :**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలి

**వేసవి లో నీటి సరఫరా సమస్యల పై మునిసిపల్ నీటి సరఫరా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**పైప్ లైన్ లీకేజీ లు రిపేర్ లపై వెంటనే స్పందించాలి....**

**21 వ వార్డులో మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మర్మమ్మత్తులు పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ కుసుమ వెంకట్ రత్నం బాబు, కమీషనర్ రమాదేవి.**

కోదాడ, మార్చి 23 (మీడియా టుడే)-:



కోదాడ పట్టణంలో వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు ముమ్మరం చేయాలనీ కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు అన్నారు. సోమ వారం కోదాడ మునిసిపల్ పరిధిలోని 21 వార్డు హుజూర్ నగర్ రహదారి పై పెట్రోల్ బంక్ ఎదురుగా మిషన్ భగీరథ మెయిన్ పైపు లైన్ మర్మమ్మత్తులను కమీషనర్ రమాదేవి, కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.వేసవి లో నీటి సరఫరా సమస్యల పై మునిసిపల్ నీటి సరఫరా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.పైప్ లైన్ లీకేజీ లు రిపేర్ లపై వెంటనే స్పందించాలన్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే వార్డు ల్లో వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కమిషనర్ కు ఆదేశించారు.నిరుపయోగంగా ఉన్న బోర్లు గుర్తించి మరమ్మత్తులు చేయాలన్నారు. పట్టణ ప్రజలు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ ద్వారా తన దృష్టి కి తేవాలన్నారు. సమస్యలను ఎమ్మెల్యే పద్మావతి సహారకారం తో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తుంకోజు రంగా చారి ఉన్నారు.

## పార్టీలో అవమానాలు భరించలేకపోతున్నా 30వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన

**మీడియా సాక్షిగా తన గోడు వెళ్లబోసుకున్న బాధితురాలు**

మీడియా టుడే ఖమ్మం ఆర్సి



ఖమ్మం : పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న తనను ఒక మహిళనని చూడకుండా కించపరుస్తున్నారని రాజకీయాలెందు కంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని 30వ డివిజన్ మహిళా కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తనపై జరుగుతున్న వేధింపులను వివరించారు. ఈ నెల 21వ తేదీన డివిజన్ పరిధిలో బూత్ లెవల్ కమిటీ సమావేశం జరిగింది. ఆ సమయంలో పార్టీకి చెందిన బొమ్మ ఉదయ్ అనే వ్యక్తి తనను ఉద్దేశించి "నీకు రాజకీయాలతో పనేంటి? ఇంట్లో ఉండి పిల్లల్ని చూసుకోవాలి కదా" అంటూ అసభ్యంగా మాట్లాడారని ఆమె ఆరోపించారు. గతంలోనూ నాలుగైదు సార్లు ఇలాగే కించపరిచారని, ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లినా సదరు వ్యక్తి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు. నేను నిన్నగాక మొన్న రాజకీయాల్లోకి రాలేదు. 1997 నుంచి గాంధీనగర్ ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం ఒక కార్యకర్తగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాను. తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నా పనితీరు తెలుసు. ఎప్పుడూ పదవుల కోసం ఆరాటపడలేదు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంటే, క్షేత్రస్థాయిలో ఇలాంటి అణచివేత చర్యలు బాధాకరం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా కార్యకర్తలకు గౌరవం దక్కాలని, తనను దూషించిన వ్యక్తిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## షహీద్ భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో శాంతి కోసం పోరాడాలి

**యుద్ధ విధానాలతో ప్రజలపై భారాలు పెరుగుతున్నాయి: ఎంసిపిఐ(యు)**

వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.



గీసుకొండ,మండలం భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) గీసుకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గీసుకొండ మండల సహకారదర్శి గూడ సురేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో మతం, ఆధిపత్యం, వనరుల పేరుతో దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాల వల్ల లక్షలాది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని విస్తరించుకోవడానికి బలహీన దేశాలను యుద్ధాల వైపు నెట్టుతోందని ఆరోపించారు.ఇటీవలి అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో దేశంలోనూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నాయని విమర్శిం చారు. ఈ పరిస్థితులను ప్రజలు ఐక్యంగా ఖండించాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు చిన్న వయసులోనే కుల, మత, ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం పోరాడి ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి ఆశయాలను ముందుకు తీసుకె ళ్లడం కోసం యువత సామ్రాజ్యవాద యుద్ధ విధానాలకు వ్యతిరేకంగా నిలబడాలని సూచించారు.అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి, విద్య, వైద్యం వంటి మౌలిక అవసరాలను ప్రజలకు ఉచితంగా అందించాలన్నారు. భగత్ సింగ్ ఆశయాలు నెరవేరే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ గ్రామ కార్యదర్శి పులిచేరు సుధాకర్, కుమార్, రవి, సంపత్, సతీష్, మహిళా సంఘం నాయకులు యమున, లలిత, కొరక్క కోమల తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన దూలపల్లి అటవీ అకాడమీ

## అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.**

దూలపల్లి,ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా దూలపల్లి తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అకాడమీ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండా సురేఖ, అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి, అటవీ పర్యావరణ శాస్త్ర సాంకేతిక విభాగం ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సీ. సువర్ణ, రాజా బహదూర్ వెంకట రామరెడ్డి పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అడవుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గాలి, నీరు, ఆహారం, జీవరాశులన్నీ ప్రకృతిపైనే ఆధారపడి ఉన్నాయని తెలిపారు. “వృక్షో రక్షతి రక్షితః” అనే సూక్తిని ఉటంకిస్తూ చెట్లను కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. పట్టణీకరణ, పరిశ్రమల విస్తరణ కారణంగా అడవులు తగ్గిపోతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ వాతావరణ మార్పులు, నీటి కొరత వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వనమహోత్సవం ద్వారా విస్తృతంగా మొక్కలు నాటుతోందని, వాటి సంరక్షణపై కూడా సమాన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క, ప్రతి కుటుంబం ఒక చెట్టు పెంచాలని పిలుపునిచ్చారు.అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి డా. సువర్ణ మాట్లాడుతూ అడవులు మానవ జీవితానికి విడదీయలేని భాగమని, మనుగడకు అవే జీవనాధారమని తెలిపారు. సహజ అడవులు సృష్టించడానికి వందల సంవత్సరాలు పడుతాయని, అవి ప్రకృతి ప్రసాదించిన అమూల్య సంపద అని పేర్కొన్నారు. అగ్నిప్రమాదాలు, వన్యప్రాణుల ముప్పు, ఆక్రమణల మధ్య అడవులను కాపాడటం సవాల్‌గా మారిందన్నారు. అడవుల సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు.ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు కీలకమని పేర్కొన్నారు. అడవుల సంరక్షణలో ఫ్రంట్‌లైన్ సిబ్బంది చేస్తున్న కృషిని కొనియాడారు.ఐపీఎస్ అధికారి అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ పర్యావరణంపై అవగాహన పెంపు అత్యవసరమని తెలిపారు. వాతావరణ మార్పులు, వరదలు, ల్యాండ్‌స్లైడ్స్ వంటి పరిణామాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు. పోలీస్ అకాడమీలో పర్యావరణ, క్లైమేట్ చేంజ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**అటవీ -- పోలీస్ అకాడమీల మధ్య అవగాహన ఒప్పందం**

ఈ సందర్భంగా దూలపల్లి తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ అకాడమీ (ం+ాఖీూ) మరియు హిమాయత్ సాగర్‌లోని రాజా బహదూర్ వెంకట రామరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ (=దీఎ==) మధ్య శిక్షణ, సామర్థ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారం కోసం అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది.ఈ ఒప్పందం ప్రకారం సంయుక్త శిక్షణ కార్యక్రమాలు, శిక్షణ సామగ్రి, ఫ్యాకల్టీ మార్పిడి, ట్రైనీలకు పరస్పర శిక్షణ అవకాశాలు కల్పించనున్నారు. శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సమన్వయం కోసం సంయుక్త అకాడమిక్ బోర్డు ఏర్పాటు చేయనున్నారు.ఈ సందర్భంగా అడవుల మరియు వన్యప్రాణుల సంరక్షణలో విశేష కృషి చేసిన అధికారులు, స్వచ్ఛంద సంస్థలకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అకాడమీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రధాన ముఖద్వారం, స్విమ్మింగ్ పూల్, కేఫెటేరియా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) వినయ్ కుమార్, పీసీసీఎఫ్ (డెవలప్‌మెంట్) రత్నాకర్ జౌహరి, సీసీఎఫ్ (అడ్మిన్) ఎస్.జే. ఆశ, సీసీఎఫ్ (క్యాంప్) క్షితిజ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రేఖాభాను, గంగిరెడ్డి తదితర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశా నిర్దేశంలేని

# బడ్జెట్‌ను ఎండగట్టిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ విభాగాల నేతలు

**మిర్యాలగూడ, మార్చి 23 (మీడియా టుడే):**

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ అని, ఇది ప్రజలను మోసం చేసే వంచన బడ్జెట్ అని మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్రంగా ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, రైతు విభాగాల నేతలు పాల్గొని, బడ్జెట్ లో జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. రైతు ,ాగం లో రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, ఈ బడ్జెట్‌లో ఆ ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటు. రుణమాఫీకి అరకొర నిధులు కేటాయించి రైతుల నోట్లో మట్టి కొట్టారు. కేసీఆర్ హయాంలో రైతన్నకు లభించిన గౌరవం నేడు కరువైందనీ మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. బీసీ విభాగం లో బీసీలకు కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలకు మొండిచేయి చూపారు. కుల వృత్తులను ప్రోత్సహించే పథకాలకు నిధుల కోత విధించడం బీసీ వర్గాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న వివక్షకు నిదర్శనం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి అన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగాలలో దళిత బంధు పథకాన్ని అటకెక్కించి, సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం దారుణం. గిరిజన తండాల అభివృద్ధికి కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు.మైనారిటీ విభాగం లో మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించిన నిధులు కేవలం కాగితాలకే పరిమితం అయ్యేలా ఉన్నాయి. గతంలో ఉన్న విద్యా, ఉపాధి పథకాలను ఈ ప్రభుత్వం నీరుగారుస్తోందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి మగ్దుం పాషా, బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి ఇలియాస్ ఖాన్, మైనారిటీ నేతలు ఎండి మాజీద్, ఎండి షోయబ్ అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో




అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బడ్జెట్ లో వాటికి నిధులు చూపకుండా ప్రజలను మభ్యపెడుతోందనీ, ఇది అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ కాదు, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టి, సంక్షేమాన్ని తుంగలో తొక్కే బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యడవెల్లి శ్రీనివాస రెడ్డి, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, పేరాల కృపాకర్ రావు, చౌగాని బిక్షం గౌడ్, అమరావతి సైదులు, చిర్ర మల్లయ్య యాదవ్, కొత్త మరేడ్డి, పిసికె ప్రసాద్, ఆయిల వెంకన్న, ఖాజా మొయినుద్దీన్, ధనావత్ శంకర్ నాయక్, మాలవత్ రవీందర్ నాయక్, రాబర్ట్, లావూరి సుధాకర్, అలీం, భూక్యా రాంబాబు, అసిం, షేక్ రఫీ, షేక్ మస్తాన్, కనిగిరి శ్రీను, సక్రాం నాయక్, గోటే కనకయ్య, రమావత్ వినోద్ నాయక్, కృష్ణ నాయక్, పులి జగదీష్ బాబు, కర్ర ఇంద్రా రెడ్డి, జాను నాయక్, రంగా నాయక్, సూర్యా నాయక్, రాజబోయిన గోపి, షేక్ ఫయాజ్, కొర్ర చిన్న నాయక్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొదిల విజయలక్ష్మి కి నివాళులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ముదిగొండ మండలం ఖానాపురం గ్రామంలో జరిగిన మాజీ సర్పంచ్ పొదిల విజయలక్ష్మి దశ దిన కర్మకు హాజరైన రాష్ట్ర మరియు జిల్లా ప్రముఖులు. మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య,మాజీమంత్రివర్యులు సంభాని చంద్రశేఖర్ మాజీ ఎంఎల్ఏ సండ్రవెంకట వీరయ్య, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు,సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర ఉపాధ్యకులు పసుపులేటి దేవేందర్,మున్నూరు కాపు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాపట్ల మురళి, ఇతర రాజకీయ పార్టీల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, కనిశెట్టి నర్సయ్య, పారా నాగేశ్వరరావు,తాళ్లూరి హనుమంతరావు, పసుపులేటి నాసరయ్య, పగడాల మంజుల, జాబిశెట్టి శ్రీనివాస్, మదూరీ పూర్ణ చందర్,సముద్రాల శ్రీనివాస్, బైరిశెట్టి శ్రీనివాస్,రాపర్తి శరత్, చామకూరి వెంకట నారాయణ, తోట రామారావు,పసుపులేటి వెంకట్, దుర్గా, రామిశెట్టి మనోహర్, మిక్కిలినేని నరేందర్,డాక్టర్ సుమంత్, కొత్త రామారావు, పగడాల నాగరాజు పుల్లారావు,ఐనాల నరసింహరావు, యర్రా అప్పారావు, మాటేటి రవి చౌడం నరసింహారావు,ఆకుతోట రాజశేఖర్, గుంటుపల్లి శ్రీదేవి, వేల్లంపల్లి వెంకటరావు, వజినేపల్లి శ్రీనివాస్,గౌరిశెట్టి వినోద్,సి హెచ్ విప్లవ కుమార్, దామ స్వరూప, అన్నపూర్ణ, నరాల నరేష్ ,తిరుమలశెట్టి జయప్రకాశ్, కోనేటి నారాయణ, యాస రామారావు,కాసిన్ని శ్రీను, సంపటి నరసింహారావు,జివివిల్ నరసింహారావు, పత్తి శ్రీను,రమేష్, గోకుల్,ఆర్ కె నాయుడు, పుల్లారెడ్డి, ప్రదీప్ రెడ్డి, పగడాల కిషోర్, కిరణ్, భట్టు పురుషోత్తం, జానీ, పెళ్ళూరి విజయ్ కుమార్, గడల నరేష్, బొమ్మిశెట్టి రమేష్,మల్లేశం,సతీష్,స్వరూపరాణి, పాణి, పసుపులేటి ఉపేందర్,వెంకట్ నాయుడు మరియు సంధ్య తదితరులు.అనంతరం వారి కుమారుడు పొదిల రవికుమార్ మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి సానుభూతి తెలియచేసారు.

# ప్రజావాణి దరఖాస్తుకు అధికారుల తక్షణ స్పందన

**-డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయింపు**

**-పేద కుటుంబానికి అండగా నిలిచిన జిల్లా అధికార యంత్రాంగం.**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

గత ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుపై అధికారులు స్పందించి, మానవీయ కోణంలో చర్యలు చేపట్టారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేటకు చెందిన రాయల రమేశ్, సులోచన దంపతులు 20 ఏళ్ళ క్రితం ఖమ్మం నగరానికి వలస వచ్చారని, వీరి చిన్న కుమారుడు అజయ్ (18) మెదడు ఎదుగుదల లోపించి మంచానికే పరిమితమయ్యాడని, తమకు సొంత ఇల్లు లేని కారణంగా కిరాయి ఇండ్లు లభించక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ఆ కుటుంబం నివాస సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు.దీనిపై స్పందించిన అధికారులు, ఆ కుటుంబానికి తక్షణ ఉపశమనం కలిగించేలా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించారు. ఇట్టి విషయంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అల్లిపురంలోని డబుల్ బెడ్ రూంల సముదాయంలో బ్లాక్ నెంబర్ 5 నందు జి7 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తూ ఉత్తర్వులను రమేష్-సులోచన దంపతులకు సోమవారం అందజేశారు.జిల్లా పరిపాలన తక్షణ స్పందనతో ఆ కుటుంబానికి నూతన ఆశలు కలిగినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలపై జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవకు ప్రజలు అభినందనలు తెలిపారు.

# పొదిలిరవికుమార్ మాతృమూర్తిపొదిల విజయలక్ష్మి మృతికి లింగాల రవికుమార్ సంతాపం




**నేలకొండపల్లి మార్చ్ 23 మీడియా టుడే**

ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త పొదిలి రవికుమార్ మాతృమూర్తి విజయలక్ష్మి అకాల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లింగాల రవికుమార్. మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంతేటి వీరభద్రం. ఎన్ ఉప్పల్ రెడ్డి. బొగ్గరపు సతీష్. తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించా రు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు.

# సామ్రాజ్యవాద అమెరికా దాడులను ఖండిద్దాం




**కోదాడ, మార్చి 23 (మీడియా టుడే)-:**

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారతదేశ దాస్య శృంఖలాలు తెంచేందుకు చిరునవ్వుతో ఉరికొయ్యని ముద్దాడిన వీర పుత్రులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులని ప్రజాశక్తి నివేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమకారులు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఎం ఎస్ కళాశాలలో నిర్వహించిన సంస్మరణ సమావేశంలో, ఆయన పాల్గొని మాట్లాడారు..దోపిడీ, పీడన,అణిచివేత, అసమానతలు లేని సమాజాన్ని కలలు గన్న సంగ్రామ శక్తి అని తెలిపారు... అది నేటికి నెరవేరలేదని ఆ వైపుగా నేటియువతరం ఆలోచించాలన్నారు. నేడు సామ్రాజ్యవాద అమెరికా అహంకారపూరితంగా మూడో ప్రపంచ దేశాలపై తన పెత్తనాన్ని చలాయించడానికి కాలు దువ్వుతుందని అన్నారు.. వ్యతిరేకించిన దేశాలపై దాడులకు పూనుకుంటూ ఆ దేశాధి నేతలను హత్య చేయిస్తున్న పరిస్థితి కొనసాగుతుందన్నారు.. ప్రస్తుతం అమెరికా దాని తొత్తు ఇజ్రాయిల్ ఇరాన్ పై దాడి చేయడానికి భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలోటిపిటిఎఫ్ నాయకులు రాపర్తి రామ నరసయ్య, ముత్తవరపు రామారావు, కోటయ్య, జే ఆర్ కే మూర్తి, బడుగుల సైదులు, జి ఎల్ ఎన్ రెడ్డి, రాఘవ రెడ్డి, వి నరసింహారావు, ఉదయగిరి, ఎన్ హరి కిషన్ రావు, ఎస్ బిక్షం, అలుగువెల్లి సత్యనారాయణ రెడ్డి, వెంకటరత్నం, మామిడి రామారావు, అప్పిరెడ్డి కైలాసం వెంకటేశ్వర్లు బంక వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ స్ఫూర్తితో లౌకిక, ప్రజాస్వామ్య భారతావని నిర్మాణానికి పోరాడాలి

### జార్జిరెడ్డి పిడిఎస్ యు పిలుపు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భారత రాజ్యాంగ పరిరక్షణకు, లౌకిక భారతావని నిర్మాణానికి జాతీయోద్యమ అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో విద్యార్థి, యువత ఉద్యమ బాటలో సాగాలని జార్జిరెడ్డిపిడిఎసు యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ఎం ఎస్ పిలుపునిచ్చారుస్థానిక ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజ్ ప్రాంగణంలో భగత్ సింగ్ రాజ్ గుర్ సుఖదేవ్ ల చిత్రపటానికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయోద్యమ లక్ష్యాలకు నేటి పాలకులు తూట్లు పొడిచారని దుయ్యబట్టారు. పాలకుల చర్యల ఫలితంగా దేశంలో విద్యా రంగంలో అసమానతలు పెరిగాయని, నిరుద్యోగం వంటి సమస్యలు యువతను వేధిస్తున్నాయని అన్నారు. విద్యా రంగంలో పెరుగుతున్న ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ వంటి అంశాలను పోరాడాలని పిలుపునిచ్చారు.భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి సందర్భంగా వారి అమరత్వాన్ని స్మరిస్తూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కాలేజ్ ఆవరణలో ఘనంగా నివాళులు అర్పించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు కేవలం స్వాతంత్ర్య సమరయోధులే కాకుండా ఒక గొప్ప ఆలోచనాపరుడు, సామాజిక మార్పు కోసం పోరాడిన యువ మేధావి అని అన్నారు. ఆయన ఆలోచనలు నేటి యువతకు దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. భగత్ సింగ్ బృందం స్ఫూర్తితో విద్య, ఉద్యోగ అవకాశాల కోసం యువత అక్షర ఉద్యమం నిర్వహించాలని అన్నారు. స్కాలర్స్ పాల్గొన్నారు.దేశంలో పేరుకుపోయిన అసమానతలు రద్దు కావాలని, సమానత్వ సమాజ స్థాపనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ నాయకులు ప్రణవ్ రంజిత్, ఇందు, నవీన్, అంకిత, మనోజ్, శ్రీను, విజయ్, ప్రవళిక, మనోజ్ఞ తదితరులు నాయకత్వం వహించారు.

## మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్


**నేలకొండపల్లి మార్చి 23**
**మీడియా టుడే**



సామ్రాజ్య వాదానికి, మతోన్మాదాన్ని కి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతిని ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం కర్నాటి కృష్ణయ్య భవనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటి భాను ప్రసాద్ మాట్లాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు న్నారు. నేటి పరిస్థిలో ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని, కార్పొరేట్ దోపిడీ ప్రజలపై ప్రారంభిస్తుందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత, రక్షణ కు విగాథం కలిగించే విధంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాలకిందకి దేశాన్ని నెట్టివేస్తున్నారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, సిపిఐ టౌన్ నాయకులు కాశబోయిన అయోధ్య, ఎస్ కే. సలాం, బి. మాధవరావు ఏఐవైఎఫ్ మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మార్చ్ 23**



కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చెత్త లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది.లారీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలైంది. బొమ్మలరామారం మండలం మల్యాల గ్రామానికి చెందిన రవీందర్ (54) ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా కీసర ఔటర్ రింగ్ వద్ద లారీ వెనుక టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.సంఘటన స్థలం నుండి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పరారైయ్యాడు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

### ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

### నేలకొండపల్లి ఎంపీడీవో ఎర్రయ్య - నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్




**నేలకొండపల్లి మార్చి 23**
**మీడియా టుడే**
దేశ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని నేలకొండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం యర్రయ్య అన్నారు. మండలంలోని గువ్వలగూడెం గ్రామంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఏడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణంలో సేవాగుణం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. అన్ని దానాలలో విద్యా దానం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జీవితంలో మనతో పాటు పక్కవారి సమస్యలను కూడా అర్థం చేసుకొని సహాయం చేయాలని అన్నారు. సమాజంలో పేదలకు, బలహీన వర్గాలకు సేవ చేయడానికి ముందు ఉండాలన్నారు. తన విద్యార్థి దశనాటి నల్గొండ ఎన్జీ కాలేజి ఎన్ఎస్ఎస్ సేవలను గుర్తు చేశారు. గౌరవ అతిథిగా హాజరైన నేలకొండపల్లి తహశీల్దార్ వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ లో కాకుండా సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన నేలకొండపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి సంతోష్ మాట్లాడుతూ యువత నేడు స్మార్ట్ ఫోన్లో రీల్స్ మోజులో పడి విలువైన చదువును అశ్రద్ధ చేస్తూ, తమ కెరీర్ను కోల్పోతున్నారన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అత్యంత బాధ్యతయుతంగా వ్యవహరించాలాన్నారు. తమ తల్లిదండ్రులు కష్టపడి పనిచేస్తేనే విద్యార్థులుచదువుకుంటున్నారని గుర్తుచేసారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లను అధికంగా వాడడం, మోటారు బైకులను అతివేగంగా నడపడం, మత్తు పదార్థాలజోలికివెళ్ళకూడదన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ వారు చెప్పినట్లు వినాలన్నారు. మనం ఏ వృత్తిలో స్థిరపడాలన్నా ఉపాధ్యాయ వృత్తిని గౌరవించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఎదగాలన్నారు. క్రమశిక్షణ లేని ఎదుగుదల ఎక్కువ కాలం నిలువదన్నారు. గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ రావెళ్ల జ్యోతి మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించడం ఆనందదాయకమన్నారు. శాఖమూరి రమేష్ మాట్లాడుతూ మార్చి 23 భగత్ సింగ్, సుక్ దేవ్, రాజ్ గురులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసిన రోజన్నారు. విద్యార్థులు వారి త్యాగాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి వెంకటేశ్వరరెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, గువ్వలగూడెం గ్రామ పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ, కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తాత్కాలిక ఉద్యోగుల నియామకం అంశంపై చర్యలు

### ఐటీడీఏ పీవోకు ఎల్ హెచ్ పి ఎస్ వినతి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : ఐ టి డి ఏ పరిధిలో తాత్కాలిక ఉద్యోగుల నియామకం అంశంపై దృష్టి సారించి , జరుగుతున్న అవినీతి , అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి , తగు విధమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ఐటీడీఏ పీవోకు లంబాడి హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పి ఎస్ ) ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి నంగారా బేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ ,భద్రాద్రి బి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య లాలూ నాయక్ లు మాట్లాడుతూ... భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గురుకులం విభాగంలో తాత్కాలిక ఉద్యోగుల నియామక ప్రక్రియ లో అవినీతి జరుగుతుందని , అన్హరులకు ఉద్యోగాలు ఇచ్చారనే వినవస్తున్న బలమైన ఆరోపణలపై తమ సంఘం దృష్టి సారించగా కొన్ని విషయాలు వెలుగు చూసాయని తెలిపారు. ఆర్ సి ఓ ,తమ కన్ను సన్నల పై పనులు చేసే , జేబులు నింపే వారికే ఈ ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలను గుర్తు చేశారు. ఈ ఎం ఆర్ ఎస్ ( ఏకలవ్య గురుకుల పాఠశాల ) లో 2023 బి 24 సంవత్సరంలో ఎలక్ట్రిషన్ ,ప్లంబర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానించి ,తమకు అనుకూలమైన వారి కీ , అన్హర్వులకే ఉద్యోగాలు ఇచ్చారని విమర్శించారు.ఇష్టానుసారంగా పేర్లు మార్చా ర ని ఆరోపించారు.పిఓ ఉత్తర్వుల కు వ్యతిరేకంగా 50 వేల రూపాయల లంచం స్వీకరించి , ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగిని , యు ఆర్ ఎ సి తిరుమలాయపాలెం నుండి ఆర్ జె సి సుదిమల్ల కళాశాలకు మార్చారని తెలిపారు. మహిళా కళాశాల గురుకుల



పాఠశాలలో పురుష అభ్యర్థులను నియమించకూడదని నిబంధనలను ఉన్న కూడా వాటిని అధిగమించి , ఆర్సిఓ నిబంధనలను తూర్పు పొడిచారని పేర్కొన్నారు.తాత్కాలిక ఉద్యోగ నియామకాలు ,ట్రాన్స్ఫర్లు ,డిప్యూటేషన్లు వంటి అనేక విషయాలలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతు న్నారని విమర్శలు చేశారు. గిరిజన గురుకులం ఆర్ సి ఓ కూడా అనేక అవినీతి, అక్రమాల ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. మీ వంటి అధికారి చిత్త శుద్ధితో గిరిజనుల అభివృద్ధి కోసం ఓవైపు పని చేస్తుంటే మరోవైపు ఇటువంటి అధికారులు గిరిజనుల భవిష్యత్తును చిదిమేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపించి , తగు విధమైన చర్యలు చేపట్టాలని కోరారు . వినతి పత్రం సమర్పించిన బృందంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవ నాయక్ ,జిల్లా కార్యదర్శి వీరన్న నాయక్ ,ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మోహన్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రేడియల్ రింగ్ రోడ్డు భూ సేకరణసర్వేకు ఆటంకాలు

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కోడంగల్ అసెంబ్లీ పరిధిలో ఉన్న కోస్గి మండలంలోని తొగాపూర్ గ్రామానికి సంబంధించి 64.11 ఎకరాల భూమిని సేకరించుటకు జనవరి నెలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం రోజు తోగాపూర్ గ్రామంలోని భూమిని కోల్పోతున్న పట్టాదారులతో సర్వేయర్, డిప్యూటీ తాసిల్దార్ మరియు డిఐ కలిసి సర్వే చేయుటకు ప్రయత్నించగా, గ్రామంలోని పట్టాదారులు వ్యతిరేకించి అధికారులతో వాగ్వివాదానికి దిగారు.



గ్రామస్తులు అందరూ కలిసి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాన్ని నిరసిస్తూ రాతపూర్వక అభ్యంతర పత్రం ను సమర్పించారు. స్వయంగా ఆర్డిఓ గ్రామానికి వచ్చి భూమి కోల్పోతున్న పట్టాదారులతో సమావేశం నిర్వహించి వాళ్ళ అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని సమస్యను పరిష్కరించే వరకు తమ భూములు
ఇచ్చే ప్రసక్తి లేదని నిర్మొహమాటంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ఇతర నాయకులతోపాటు వ్యవసాయదారులు పాల్గొన్నారు.

# 'ఆశా' వర్కర్ల సమస్యలపై ఖమ్మం లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
రాష్ట్ర బి ఆర్ టి యు అధ్యక్షులు రాంబాబు యాదవ్ ఆదేశానుసారం ఆశ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోషి పిలుపుమేరకు ఖమ్మం జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు ఎండి వై పాషా అధ్యక్షతన పెవీలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు (జడ్పీ సెంటర్) పెద్ద ఎత్తున నిరసన ప్రదక్షణ నిర్వహించడం జరిగినది.ఆశలకు చెల్లిస్తానన్నటువంటి కనీస వేతనాలను 18 వేల రూపాయలు ఆశాల భద్రత,ఆశాల నియామకాలు,ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ తదితర డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కల్పించాలని ఈ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగినది,. రాష్ట్ర ప్రభుత్వం ఆశలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వెల్లడించడం అయినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు ఎండీ .వై . పాషా,ట్రాలీ యూనియన్ స్వామీ, ఆటో యూనియన్ షేక్ మహ్మద్ ఠాగూర్ బి ఆర్ ఎస్ వార్డు సభ్యులు వినోద ఆశ వర్కర్స్ యూనియన్ శైలజ సులోచన సమత కవిత నాగమణి రేణుక జ్యోతి. లక్ష్మీ. చిన్న వెంకమ్మ మంజుల పాల్గొనడం జరిగినది.

## ఆలయ ప్రధాన అర్చకులకు ఘన సన్మానం



**( హుజూర్ నగర్ )// మేళ్ళచెరువు: మీడియా టుడే మార్చి 23 :**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువులో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం లోని ప్రధాన అర్చకులు శ్రీ కొంకపాక శివ విష్ణువర్ధన్ శర్మకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారాలలో భాగంగా ఉత్తమ దేవాలయ అర్చకుడిగా సత్కరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం 23-3-2026న దేవాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నాగేల్ల శంబిరెడ్డి,మేళ్లచెరువు గ్రామ సర్పంచి బచ్చు పద్మావతి శ్రీనివాసరెడ్డి,మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు గ్రామ పురోహితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి మరియు గ్రామ పెద్దలు కాకునూరి భాస్కర్ రెడ్డి, ఇరిగేల రామకృష్ణారెడ్డి,బేత రవీందర్ రెడ్డి, గజ్జల శంకర్ రెడ్డి మరియు ఆలయ అర్చకులు కొంకపాక ధనుంజయ శర్మ,సాయిమహేష్ మరియు దేవాలయ సిబ్బంది,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులుల్గొన్నారు.

## స్వాతంత్రం కోసం పోరాడిన ధీరుడు భగత్ సింగ్

### భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం కృషి చేద్దాం




**మీడియా టుడే మధిర:**

దేశ స్వతంత్రం కోసం అహర్నిశలు పోరాడిన ధీరుడు భగత్ సింగ్ అని రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య,డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామ్ శెట్టి పుల్లయ్య భవన నందు సోమవారం ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతాలు కులాలు మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పబ్బ గడుపుకుంటుందనీ ధ్వజమెత్తారు. భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దివ్వేల వీరాంజనేయులు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సాయి, కొండపాటి నరేంద్ర, కొమ్మూరి నరేష్, నాయిని గణేష్, శీలం జగన్మోహన్ రెడ్డి, కోట శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నేడు జరిగే గంజాయి నిర్మూలన అవగాహన సదస్సును జయప్రదం చేయండి

### నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్

**నేలకొండపల్లి మార్చ్ 23 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల కేంద్రంలోమంగళవారంఉదయం 10 గంటలకు నేలకొండపల్లిలోని శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గంజాయి నిర్మూలన పై నేలకొండపల్లిపోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరుగుతుందని .నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ చెప్పారు. ఈ సదస్సుకుమం డలంలోని యువతి యువకులు,ప్రజలు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని పి సంతోష్ కోరుతున్నారు.

# ఘనంగా వీర స్వాతంత్ర సమరయోధుల వర్ధంతి



**( సూర్యాపేట జిల్లా)// హుజూర్ నగర్ : మీడియా టుడే మార్చి 23 :**

దేశ స్వాతంత్రం కోసం అమూల్యమైన తమ ప్రాణాలను తృణప్రయంగా అర్పించిన వీర స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు సుఖదేవ్ ల 95వ వర్ధంతి సభను సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ.... ఎందరో మహానుభావులు త్యాగ ఫలితంతో మరెందరో విప్లవ వీరుల అసమాన త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్రాన్ని నేడు పాలకులు విదేశీ శక్తులకు ధారబోస్తున్నారని,మతం పేరుతో,కులం పేరుతో సమాజాన్ని చీలికలు పేలికలు చేస్తున్నారని, మూడో ప్రపంచ యుద్ధ మహమ్మారి కళ్ళ ముందు ఉన్నా కనీసం ఖండించలేని స్థితిలో ఉండటం శోచయమని మోడీ మౌనం దేశానికి శాపంగా మారే ప్రమాదం ఉందని వారు అన్నారు. దేశంలోని వామపక్ష శక్తులన్నీ ఐక్యం కావలసిన సమయం ఆసన్నమైందని ఈ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాలన్నా, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకుల నిజస్వరూపాన్ని ప్రజలకు వివరించాలన్నా వామపక్ష పార్టీలు ఏకమై బలోపేతం అయ్యి మతోన్మాద శక్తులను వెనక్కి కొట్టాలని లేకపోతే ఈ దేశం మళ్ళీ విదేశీ శక్తులకు దాసోహం కాక తప్పదని అంబానీ ఆధాని లాంటి వారికి వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని అప్పనంగా అందిస్తున్నారని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేశారని కనీసం వారికి సమ్మె చేసుకునే హక్కు కూడా లేకుండా పోయిందని వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విఫలయత్నం చేస్తుందని అందుకనే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను చట్టబద్ధత చేయాలంటే చేయలేకపోతున్నారని దేశవ్యాప్తంగా జన గణనలో కులగణన చేయడానికి కేంద్ర ప్రభుత్వం జంకుతోందని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి, యువజన నాయకులు రాపోలు నవీన్, జింకల భాస్కర్,తక్కిళ్ళ నాగార్జున,ఎర్రమాద శేఖర్, చంద్రమళ్ళ సాయి,మెలుసు ప్రశాంత్, అనిల్, సత్యనారాయణ, శ్రీరాములు, రమేష్ పాల్గొన్నారు.

# మతోన్మాదాన్నికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి

### సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి,

**నేలకొండపల్లి మార్చి 23 మీడియా టుడే**


సామ్రాజ్య వాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, పిలుపునిచ్చారు. సోమవారం భారత స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవుల 95 వ వర్ధంతిని సిపిఎం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం డివైఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని సామ్రాజ్యవాదానికి, దోపిడి వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు న్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ అధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కార్పొరేట్ శక్తులు తమ దోపిడీని ప్రజలపై ప్రారంభించిందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను కులం మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని అన్నారు. బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాంతరంగిక భద్రత, రక్షణకు విగాథం కలిగించేలా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించి దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని, భవిష్యత్ తరాలకు ఉపాధి అవకాశాలు లేకుండా మళ్లీ సామ్రాజ్యవాద కబంధహస్తాలకిందకి దేశాన్ని




నెట్టివేస్తున్నారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాధాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ స్ఫూర్తితో బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు, మారుతి కొండలరావు, పెద్దిరాజు నరసయ్య, ఎడ్ల తిరుపతిరావు, కూరపాటి ప్రసాద్, దుగ్గి నరసింహారావు, అనాసాగరం సర్పంచ్ బొడ్డు రాంబాబు, గరికపాటి మధు, కోదండ రామారావు, డేగల హరి ప్రసాద్, పగడాల నాగేశ్వరరావు, కెవి చారి, తదితరులు పాల్గొన్నారు.

# అమరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తిని వెలుగెత్తి చాటుదాం

### -ఖమ్మం నగరంలో కాగడాల ప్రదర్శన



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

నిజమైన దేశభక్తులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఖమ్మం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ మయూరి సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు కాగడాలతో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య ,అరుణోదయ జిల్లా అధ్యక్షుడు యోగానందం మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాద చర్యలు నిరసిస్తూ, భారత్ అమెరికాతో చమురు వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయెల్ దాడులను ఆపాలని, ప్రపంచ శాంతిని వెలుగెత్తి చాటుతూ ఐక్యంగా పోరాడాలన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. ప్రతీయేటా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తానని, ఐదేళ్లలో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని ప్రగల్భాలు పలికిన నరేంద్ర మోడీ ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా కమిషన్ సిఫారసులను పునః పరిశీలించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రించాలని కోరారు. నేటికీ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లు అమరులై 95 ఏండ్లు కావొస్తుందనీ, నేటి వారి మార్గం అనుసరణీయమని అన్నారు. అమరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకై కొట్లాడాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి టి యు సి ఐ జిల్లా నాయకులు సివై పుల్లయ్య ఆవుల అశోక్ కోయిల శ్రీనివాస్ పి వై ఎల్ నాయకులు ధరణి తోట రమేష్ ఉపేందర్ వెంకటేష్ పి ఓ డబ్ల్యు నాయకులు టి ఝాన్సీ, శోభ పిడిఎస్యు నాయకులు హరిచంద్ర ప్రసాద్ సురేష్ వినయ్ విష్ణు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ కేసు విచారణలో నత్తనడక

### మంద కృష్ణ మాదిగ ధ్వజం- బాధ్యులను కాపాడే ప్రయత్నం వద్దు

### రాజేష్ మృతిపై మంద కృష్ణ ఫైర్.

**కోదాడ, మార్చి 23 (మీడియా టుడే)-:**

కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసు విచారణలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ విమర్శించారు. సోమవారం కోదాడలో ఆయన మాట్లాడుతూ విచారణ ప్రారంభించి మూడు నెలలు కావస్తున్నా ఇంకా పూర్తి కాకపోవడం వెనుక పోలీసులను కాపాడే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఈ కేసులో ప్రధాన బాధ్యులైన చిలుకూరు ఎస్ఐ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద, శాఖపరమైన, చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదు చేయాల్సి ఉన్నా, అప్పటి డీఎస్పీ, ప్రస్తుత డిఎస్పి, మరియు ఎస్పీ నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. డీజీపీ శివధర్ రెడ్డి స్థాయికి ఫిర్యాదు వెళ్లే వరకు కేసు నమోదు కాకపోవడం శోచనీయమన్నారు. ఎస్సీ ఎస్టీ



చట్టం సెక్షన్ 4 ప్రకారం వీరిపై కేసు నమోదు చేయాలన్నారు నాడు అడ్డగూడూరులో జరిగిన మరియమ్మ లాకప్ డెత్ జరిగినప్పుడు అప్పటి ప్రభుత్వం వేగంగా స్పందించిందని, నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు నెలలు అయినప్పటికీ స్పందించకపోవడం దారుణమన్నారు. ఒక బీసీ సీఐని సస్పెండ్ చేసి, అగ్రవర్ణానికి చెందిన ఎస్ఐని కాపాడుతున్నారని ఆరోపించారు. త్వరలోనే అదనపు డీజీపీ మహేష్ భగవత్ మరియు ముఖ్యమంత్రిని కలిసి ఈ కేసులో న్యాయం జరిగేలా పోరాడుతామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు .విచారణాధికారిగా ఉన్న డీఎస్పీ రవి ఈరోజు ఇచ్చిన హామీ మేరకు మూడు, నాలుగు రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**వారంలో రాజేష్ మృతి కేసు కొలిక్కి... డీఎస్పీ రవి**

సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ మృతి కేసులో దర్యాప్తు సాగుతోంది. ఈ కేసు విచారణలో భాగంగా నల్గొండ డీఎస్పీ రవి సోమవారం కోదాడ పట్టణానికి విచ్చేసి కీలక వివరాలను సేకరించారు. రాజేష్ మృతికి సంబంధించిన హైకర్ట్ ఇంజెక్షన్‌ను రాజేష్ తల్లి లలితమ్మ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉందని, మరో నాలుగైదు రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి పీపీ (ప్రా) అభిప్రాయం తీసుకున్న అనంతరం కేసును ఫైనలైజ్ చేస్తామని డీఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏపూరి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్ పాతకోట్ల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు కుడుముల శ్రీను, లంజపల్లి శ్రీను, కొండపల్లి సూర్య ప్రకాష్ , ఆకారపు కొండలు, ములుగూరి సైదులు, బోర్ర సునీల్ , పిడమర్తి పెద్ద వెంకట్రావు పందింటి నవీన్, పంది శీను, కర్ల శివ, కర్ల ప్రేమ్ కర్ల కమల్ తదితరులు పాల్గొన్నారు

# "భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ అమరవీరుల స్వప్నం మిగిలిపోయే ఉంది"

## (అమరవీరుల వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం)



**నేలకొండపల్లి మార్చి 23 మీడియా టుడే**

ఈరోజు "షాహిద్ దివాస్" మార్చి 23 నాటీ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరాలు దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన భరతమాత ముద్దుబిడ్డలు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవులను ఆనాటి సామ్రాజ్యవాద బ్రిటీష్ ప్రభుత్వం 1931 మార్చి 23 రాత్రి 7:30 గంటలకు ఉరి తీయడం జరిగినది. దేశం కోసం వారు చేసిన పోరాటాలు బలిదానాలను త్యాగాలను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకొని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క భారతీయుడు పునరంకితం కావలసిన అవసరం ఉన్నది. "ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలని" యుక్త వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యల ముద్దాడిన మహావీరులు. దేశభక్తికి త్యాగాలకు పోరాటాలకు ప్రతీకైన ఆనాటి అవిభక్త పంజాబ్ రాష్ట్రంలోనే (ప్రస్తుతం పాకిస్తాన్లో) లయన్ పూర్ దగ్గరలో గల బంగా గ్రామంలో ఒక సిక్కు కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ మరియు విద్యావతి దంపతులకు 1907 సెప్టెంబర్ 28న భగత్ సింగ్ జన్మించినాడు. అదేవిధంగా సుఖ్ దేవ్ థాపర్ కూడా పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామంలో 1907 మే 15న జన్మించినాడు మరియు రాజగురువు పూర్తి పేరు శివరాం హరిరాజు గురు ఇతను మహారాష్ట్రలోనే పూనే ప్రాంతంలో కేడ్ అనే చిన్న గ్రామంలో హరి నారాయణ మరియు పార్వతి బాయ్ దంపతులకు 1908 ఆగస్టు 24న జన్మించినాడు. వీరు ముగ్గురు కూడా చిన్న వయసులోనే నరనారాన దేశభక్తిని గుండెల్లో నింపుకున్న విప్లవ యువ యోధులు. భారత ఉపఖండంలోకి వ్యాపారం పేరుతో అడుగుపెట్టిన ఈస్ట్ ఇండియా కంపెనీ వారు భారతదేశంలోనే అంతర్గతంగా ఉన్న ఆస్థాన రాజుల కలహాలను ఆసరాగా చేసుకొని రమారమీ 200 సంవత్సరాలు అనగా 17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు సామ్రాజ్యవాద కాంక్షతో భారతదేశాన్ని వలస దేశంగా చేసుకొని బ్రిటిష్ వారు పరిపాలించడం జరిగింది. అతి నిరంకుశ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర సంపాదనకై అనేక ఉద్యమాలు భారతదేశంలో జరిగినవి. అందులో అనేక సాయుధ పోరాటాలు మరియు శాంతియుత ఉద్యమాలు కొనసాగినాయి. భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యంగా (1857-1947) కాలంనాటి బ్రిటిష్ పాలన నుండి భారతదేశం విముక్తి కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ప్రత్యేకంగా 19వ శతాబ్దంలో విద్యార్థి యువకులు చేసిన పోరాటాలు సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ చరిత్రగా చెప్పవచ్చు. దేశ స్వాతంత్రం కోసం విద్యార్థులు యువత సాధ పోరాటాలు రహస్య సంఘాలు మరియు విప్లవాత్మక చర్యల ద్వారా పోరాటాలు కొనసాగించారు. అందులో ముఖ్యంగా కుదిరాంబోస్, కపుల్ల చాకి, సూర్య సీన్, కల్పనా దత్త, ప్రీతిలత, వడ్డెదర్ జతిన్ దాస్ అజయ్ గౌస్ ఉద్ధం సింగ్ భగత్ చరణ్ దుర్గాదేవి ఆజాద్ చంద్రశేఖర్ బట్కేశ్వర్ దత్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లు కొనసాగించిన పోరాటం ఎంతో ఘన కీర్తిని గడిచిందని చెప్పవచ్చు. మొదట (ఎ=ూ) హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో 1924 సంవత్సరంలో సచంద్రనాథ్ సన్యాల్, రాంప్రసాద్ బిస్మిల్లా మరియు జోగేంద్ర చటర్జీల కార్యకలాపాలు వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఆజాద్ చంద్రశేఖర్ భగత్ సింగ్ రాజ్ గురు జతిందాస్ మరియు అజయ్ గోస్ వంటి విప్లవ కారుల చేత 1928లో ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్ల మైదానంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థ స్థాపించి సాయుధ పోరాటం చేసిన ఒక ప్రధాన విప్లవాత్మక సంస్థ అనేక కీలక సంఘటనకు కేంద్ర బిందువు అయింది. 1919 ఏప్రిల్ 15న అమృత సర్ లోనే జలియన్వాలాబాగ్ మైదానంలో రౌలత్ చట్టాన్ని నిరసిస్తూ, మరియు సత్యపాల్, సైపోద్దిన్ కిమ్లాల అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ శాంతియుతంగా వేలాదిమంది సమావేశం అయ్యారు. అట్టి సమావేశమైన విషయం తెలుసుకున్న బ్రిటిష్ పోలీస్ అధికారి జనరల్ డయ్యర్ నాయకత్వంలో పోలీసులు మైదానంలోనే ఉద్యమకారులను బయటికి వెళ్లకుండా మార్గాలన్నీ మూసివేసి ఎటువంటి హెచ్చరికలు లేకుండా నిరాయుధులైన ఉద్యమకారులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినారు. ఇది భారత స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ఒక ఘోరమైన ఘటనగా చరిత్రలో చెప్పవచ్చు. ఈ కాల్పులలో హంటర్ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 1000 మంది మరణించారని 2000 మంది గాయపడ్డారని తెలిపింది. కానీ అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం లెక్కల ప్రకారం కేవలం 379 మంది మాత్రమే మరణించారని తెలిపింది. జలియన్వాలాబాగ్ ఘటనకు కారుకుడైన రీజినల్ డయ్యర్ను లండన్ లో కాగ్టన్ హాల్లో ఉద్ధం సింగ్ కాల్చి చంపి బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోయాడు. 1928 అక్టోబర్ 30న సైమన్ కమిషన్ భారత పర్యటన సందర్భంగా భారతదేశంలోనే స్థితిగతులను అధ్యయనం చేయుటకు అట్టి సైమన్ కమిషన్ నందు ఒక్క భారతీయుడు కూడా లేనందున సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా "సైమన్ గో బ్యాక్" అనే నినాదాలతో దేశవ్యాప్తంగా అనేక నిరసన ప్రదర్శనలు జరిపినారు ఆ పోరాటంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అండ్ అసోసియేషన్ సంస్థ తీసుకున్న నిర్ణయాలు అత్యంత కీలకమైనవిగా చెప్పవచ్చు. లాహోర్ లో జరిగిన సైమన్ కమిషన్ గో బ్యాక్ నిరసన ప్రదర్శనకు లాలా లజపతిరాయ్ నాయకత్వం వహించినాడు. అట్టి నిరసన ప్రదర్శనలు పోలీసులు లాఠీచార్జి చేసి లాలా లజపతిరాయ్ గాయపరిచినారు. ప్రత్యేకంగా పోలీస్ సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ లాలా లజపతిరాయ్ పై వ్యక్తిగతంగా దాడి చేసినాడు. అట్టి దాడిలో తీవ్రంగా గాయపడిన రాయ్ తను పూర్తిగా కోలుకోలేక నవంబర్ 15 1928న మరణించినాడు. అయితే ఈ విషయం బ్రిటిష్ పార్లమెంట్లో లేవనెత్తినప్పుడు లాలా లజపతిరాయ్ జలియన్వాలాబాగ్ లో జరిగిన లాఠీచార్జి వల్ల మరణించలేదని బ్రిటిష్ ప్రభుత్వం అట్టి వాదనను తిరస్కరించింది. ఈ విషయం భగత్ సింగ్ తీవ్రంగా కలిసి వేసింది నాటి నాటి చార్జి ఘటనకు సాక్షిగా ఉన్న భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యమైన నాయకుడైన లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రమాణం చేసి ఉన్నాడు. లాల లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కార్టును చంపాలని హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ సంస్థ నాయకులైన భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్ అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నారు. 1928లో డిసెంబర్ 17న లాహోర్లో భగత్ సింగ్ రాజ్ గురు జయ గోపాల్ భాగ వతి చరణ్ లు కలిసి ఒక పథకం ప్రకారం జేమ్స్ ఏ స్కాట్ ను చంపాలనుకొని పొరపాటున డిప్యూటీ సూపరిండెంట్ అయినా జె పి సాండర్స్ ను కాల్చి చంపారు. ఎవరైతేనే బ్రిటిష్ ఏజెంట్ ఏ కదా అని అక్కడ నుంచి పారిపోయి రెండు రోజులు రహస్యంగా లాహోర్లో ఉండి అక్కడి నుంచి తప్పించుకొనుటకు ఒక పథకం ప్రకారం భగత్ సింగ్ గడ్డం చేసి తల బాగా తీసివేసి జుట్టు కత్తిరించుకొని సూటు బూటు వేసుకొని బ్రిటిష్ దొరల తయారయ్యాడు. భగత్ చరణ్ భార్య దుర్గాదేవి భగత్ సింగ్ భార్యగా మారింది తన రెండు నెలల కొడుకును వారి వెంట తీసుకొని రాజ్ గురు కూలిగా వేషం వేసి సూట్ కేస్ నెత్తిన పెట్టుకొని మరియు ఆజాద్, సుఖ్ దేవ్ లు సన్యాసులుగా వేషం మార్చి బ్రిటిష్ పోలీస్ కళ్ళుగప్పి రైలు ఎక్కి లాహోర్ నుండి వెళ్ళిపోయినారు. గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం మరియు చౌరీ చౌర ఘటనలతో ఉద్యమాలను నిలిపివేయడం లాంటి శాంతియుత ఉద్యమాలు, పద్ధతులు పట్ల కొంత అసహనంగా ఉన్న హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ నాయకులు రష్యా కమ్యూనిస్టు నాయకుడైన వ్లాదిమిర్ లెనిన్ నాయకత్వంలో 1917 అక్టోబర్ విప్లవంతో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా రష్యాలో సోషలిస్ట్ రాజ్యాన్ని స్థాపించి. కార్మికులకు మరియు రైతులకు అధికారాలను సంక్రమింప చేసిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేవలం బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడం మాత్రమే కాకుండా దోపిడి లేని సంపూర్ణ స్వేచ్ఛ స్వతంత్రాలు కావాలని రైతులు మరియు కార్మికుల రాజ్యం రావాలని ధనిక పేద తేడాలు లేని సమ సమాజం రావాలని వారు బలంగా నమ్మారు. అహింస మార్గం కంటే విప్లవాత్మక మార్పులతో బలమైన పోరాటాలు నిర్మించడం ద్వారా బ్రిటిష్ వారిని దేశం విడిచి వెళ్లిపోయేలా చేయాలని వారు భావించారు. ఆంగ్లేయులను గడగడ లాడించేందుకు ఇంకా ఎలాగైనా బ్రిటిష్ వాళ్ళను దేశం నుండి వెళ్లగొట్టాలని మన స్వాతంత్ర కాంక్ష బ్రిటీష్ వారికి తెలియపరచాలని 1893లో ఫ్రెంచి ఉద్యమకారుడు ఎమిలీ హెన్రీ ఫ్రాన్స్ పార్లమెంటుపై బాంబు విసిరిన ఘటనను భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకొని బాంబు తయారు చేసే బాధ్యత జతిన్ దాస్ కు అప్పగించాడు. పార్లమెంట్లో బాంబు వేసే బాధ్యత భగత్ సింగ్ మరియు బట్ కేశ్వర దత్ లు తీసుకున్నారు. 1929 ఏప్రిల్ 8న బట్టుకేశ్వర్ దత్ మరియు భగత్ సింగ్ ఇద్దరు కలిసి బ్రిటన్ పార్లమెంటులోకి వెళ్లి ఎవరికీ ప్రాణహాని కలగనటువంటి పొగ బాంబును వేసి పారిపోకుండా బ్రిటీష్ చెవిటి వారికి స్వరాజ్యం మా జన్మ హక్కు అని, అంధకారం అల్లకొల్లాలో భయంకరమైన బాంబు శబ్దంలో పార్లమెంట్లో కరపత్రాలు వెదజల్లారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" "సామ్రాజ్యవాద్ ముర్దాబాద్" అని దిక్కులు పెక్కటిల్లెల పార్లమెంట్ నందు నినాదాలు చేశారు బ్రిటిష్ వారు భారతీయులను అణిచివేయడానికి తీసుకొచ్చే నల్ల చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తూ సందేశం ఇచ్చినారు. అప్పుడు బ్రిటిష్ వారు వారిని అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పెట్టారు. అక్కడి జైల్లో భారతీయ ఖైదీల పట్ల ఆంగ్లయ అధికారులు అవలంబిస్తున్న వివక్షత చర్యలను నిరసిస్తూ బ్రిటన్ ఖైదీలతో పాటు భారతీయ ఖైదీలను కూడా సమానంగా చూడాలని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని 116 రోజులు భగత్ సింగ్ నిరాహార దీక్ష చేసినాడు అప్పుడు భగత్ సింగ్ నిరాహార దీక్ష చేసే నాటికి అతని వయసు కేవలం 22 ఏళ్లు మాత్రమే ఆ వయసులోనే భగత్ సింగ్ ఎంత మొండివాడు ఈ ఘటన ద్వారా మనకి అర్థమవుతుంది. ఢిల్లీ జైలు నుంచి రాహుల్ జైలుకు భగత్ సింగ్ లాహోర్ లోనే బేరక్ నెంబర్ 15 లో ఒక చిన్న గదిలో ఉంచారు. 1929 సెప్టెంబర్ 12న కోర్టు ఆదేశంతో కొన్ని పుస్తకాలు తెల్ల పేపర్లు మరియు పెనులు భగత్ సింగ్ తెప్పించుకున్నాడు, ఆ జైల్లోనే నేనెందుకు "నాస్తికుని అయ్యాను" అనే పుస్తకాన్ని హేతుబద్ధంగా వ్రాసినాడు. 1931 మార్చి 23న భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లకు బ్రిటిష్ న్యాయస్థానం ఖరారు చేసింది. అయినా చెరగని చిరునవ్వుతో చెక్కుచెదరని ధైర్యంతో ఆ చిన్ని జైలు గది 4 గోడల మధ్య పుస్తకాలతో గడుపుతూ ప్రపంచ మేధావులు వ్రాసిన పుస్తకాలను అధ్యయనం చేస్తూ మార్క్సిజం నుండి బుద్ధిజం వరకు అనేక సాహిత్యాలను అవపోసన పట్టినాడు. కారల్ మార్క్స్, ఎంగెల్స్ , టాల్ స్టాయ్, బెట్రన్ రస్సెల్ లార్డ్ బైరన్ ఉమర్ కయ్యుం జాన్సవర్ట్ మిల్ మొదలగు రచయితల కవితలు కొటేషన్లు తన పుస్తకాలు నోట్స్ నిండా నింపేవాడు సామ్రాజ్యవాద విశ్వభావం గురించి రాసుకున్నాడు. ఇంకా కొన్ని నిమిషాలలో భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు లను ఉరి తీసే సమయానికి భగత్ సింగ్ రాంప్రసాద్ బిస్మిల్లా యొక్క ఆత్మ కథ "దేశభక్తుని కోరిక" అనే పుస్తకం చదువుతున్న సమయంలో ఆంగ్లేయ అధికారి వచ్చి సర్దార్ జి మిమ్మల్ని ఉరి తీయడానికి ఆర్డర్ వచ్చింది లేవండి అన్నాడు. కానీ భగత్ సింగ్ అదరలేదు బెదరలేదు కాస్త ఆగండి ఒక విప్లవకారుడు మరొక విప్లవ కారుడితో సంభాషిస్తున్నాడు అంటూ పుస్తకంలో పూర్తిగా మునిగిపోయాడు, కొన్ని క్షణాల్లో ఉరి కంభం పై ప్రాణాలు గాలిలో కలిసిపోవడం ఖాయం అని తెలిసిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ముగ్గురు కలిసి గుండె నిబ్బరంతో, నిర్మలమైన కళ్ళతో, నిచ్చలమైన చూపుతో, "భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ అమరవీరుల స్వప్నం మిగిలిపోయే ఉంది"ఈరోజు "షాహిద్ దివాస్" మార్చి 23 నాటీ బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీర కిశోరాలు దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన భరతమాత ముద్దుబిడ్డలు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవులను ఆనాటి సామ్రాజ్యవాద బ్రిటీష్ ప్రభుత్వం 1931 మార్చి 23 రాత్రి 7:30 గంటలకు ఉరి తీయడం జరిగినది. దేశం కోసం వారు చేసిన పోరాటాలు బలిదానాలను త్యాగాలను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకొని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క భారతీయుడు పునరంకితం కావలసిన అవసరం ఉన్నది. "ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలని" యుక్త వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఉరికొయ్యల ముద్దాడిన మహావీరులు. దేశభక్తికి త్యాగాలకు పోరాటాలకు ప్రతీకైన ఆనాటి అవిభక్త పంజాబ్ రాష్ట్రంలోనే (ప్రస్తుతం పాకిస్తాన్లో) లయన్ పూర్ దగ్గరలో గల బంగా గ్రామంలో ఒక సిక్కు కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ మరియు విద్యావతి దంపతులకు 1907 సెప్టెంబర్ 28న భగత్ సింగ్ జన్మించినాడు. అదేవిధంగా సుఖ్ దేవ్ థాపర్ కూడా పంజాబ్ రాష్ట్రంలో లూథియానా గ్రామంలో 1907 మే 15న జన్మించినాడు మరియు రాజగురువు పూర్తి పేరు శివరాం హరిరాజు గురు ఇతను మహారాష్ట్రలోనే పూనే ప్రాంతంలో కేడ్ అనే చిన్న గ్రామంలో హరి నారాయణ మరియు పార్వతి బాయ్ దంపతులకు 1908 ఆగస్టు 24న జన్మించినాడు. వీరు ముగ్గురు కూడా చిన్న వయసులోనే నరనారాన దేశభక్తిని గుండెల్లో నింపుకున్న విప్లవ యువ యోధులు. భారత ఉపఖండంలోకి వ్యాపారం పేరుతో అడుగుపెట్టిన ఈస్ట్ ఇండియా కంపెనీ వారు భారతదేశంలోనే అంతర్గతంగా ఉన్న ఆస్థాన రాజుల కలహాలను ఆసరాగా చేసుకొని రమారమీ 200 సంవత్సరాలు అనగా 17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు సామ్రాజ్యవాద కాంక్షతో భారతదేశాన్ని వలస దేశంగా చేసుకొని బ్రిటిష్ వారు పరిపాలించడం జరిగింది. అతి నిరంకుశ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సంపూర్ణ స్వాతంత్ర సంపాదనకై అనేక ఉద్యమాలు భారతదేశంలో జరిగినవి. అందులో అనేక సాయుధ పోరాటాలు మరియు శాంతియుత ఉద్యమాలు కొనసాగినాయి. భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యంగా (1857-1947) కాలంనాటి బ్రిటిష్ పాలన నుండి భారతదేశం విముక్తి కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ప్రత్యేకంగా 19వ శతాబ్దంలో విద్యార్థి యువకులు చేసిన పోరాటాలు సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ చరిత్రగా చెప్పవచ్చు. దేశ స్వాతంత్రం కోసం విద్యార్థులు యువత సాధ పోరాటాలు రహస్య సంఘాలు మరియు విప్లవాత్మక చర్యల ద్వారా పోరాటాలు కొనసాగించారు. అందులో ముఖ్యంగా కుదిరాంబోస్, కపుల్ల చాకి, సూర్య సీన్, కల్పనా దత్త, ప్రీతిలత, వడ్డెదర్ జతిన్ దాస్ అజయ్ గౌస్ ఉద్ధం సింగ్ భగత్ చరణ్ దుర్గాదేవి ఆజాద్ చంద్రశేఖర్ బట్కేశ్వర్ దత్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లు కొనసాగించిన పోరాటం ఎంతో ఘన కీర్తిని గడిచిందని చెప్పవచ్చు. మొదట (ఎ=ూ) హిందుస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్ సంస్థ ఆధ్వర్యంలో 1924 సంవత్సరంలో సచంద్రనాథ్ సన్యాల్, రాంప్రసాద్ బిస్మిల్లా మరియు జోగేంద్ర చటర్జీల కార్యకలాపాలు వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఆజాద్ చంద్రశేఖర్ భగత్ సింగ్ రాజ్ గురు జతిందాస్ మరియు అజయ్ గోస్ వంటి విప్లవ కారుల చేత 1928లో ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్ల మైదానంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ అనే సంస్థ స్థాపించి సాయుధ పోరాటం చేసిన ఒక ప్రధాన విప్లవాత్మక సంస్థ అనేక కీలక సంఘటనకు కేంద్ర బిందువు అయింది. 1919 ఏప్రిల్ 15న అమృత సర్ లోనే జలియన్వాలాబాగ్ మైదానంలో రౌలత్ చట్టాన్ని నిరసిస్తూ, మరియు సత్యపాల్, సైపోద్దిన్ కిమ్లాల అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ శాంతియుతంగా వేలాదిమంది సమావేశం అయ్యారు. అట్టి సమావేశమైన విషయం తెలుసుకున్న బ్రిటిష్ పోలీస్ అధికారి జనరల్ డయ్యర్ నాయకత్వంలో పోలీసులు మైదానంలోనే ఉద్యమకారులను బయటికి వెళ్లకుండా మార్గాలన్నీ మూసివేసి ఎటువంటి హెచ్చరికలు లేకుండా నిరాయుధులైన ఉద్యమకారులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపినారు. ఇది భారత స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ఒక ఘోరమైన ఘటనగా చరిత్రలో చెప్పవచ్చు. ఈ కాల్పులలో హంటర్ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 1000 మంది మరణించారని 2000 మంది గాయపడ్డారని తెలిపింది. కానీ అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం లెక్కల ప్రకారం కేవలం 379 మంది మాత్రమే మరణించారని తెలిపింది. జలియన్వాలాబాగ్ ఘటనకు కారుకుడైన రీజినల్ డయ్యర్ను లండన్ లో కాగ్టన్ హాల్లో ఉద్ధం సింగ్ కాల్చి చంపి బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోయాడు. 1928 అక్టోబర్ 30న సైమన్ కమిషన్ భారత పర్యటన సందర్భంగా భారతదేశంలోనే స్థితిగతులను అధ్యయనం చేయుటకు అట్టి సైమన్ కమిషన్ నందు ఒక్క భారతీయుడు కూడా లేనందున సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా "సైమన్ గో బ్యాక్" అనే నినాదాలతో దేశవ్యాప్తంగా అనేక నిరసన ప్రదర్శనలు జరిపినారు ఆ పోరాటంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అండ్ అసోసియేషన్ సంస్థ తీసుకున్న నిర్ణయాలు అత్యంత కీలకమైనవిగా చెప్పవచ్చు. లాహోర్ లో జరిగిన సైమన్ కమిషన్ గో బ్యాక్ నిరసన ప్రదర్శనకు లాలా లజపతిరాయ్ నాయకత్వం వహించినాడు. అట్టి నిరసన ప్రదర్శనలు పోలీసులు లాఠీచార్జి చేసి లాలా లజపతిరాయ్ గాయపరిచినారు. ప్రత్యేకంగా పోలీస్ సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ లాలా లజపతిరాయ్ పై వ్యక్తిగతంగా దాడి చేసినాడు. అట్టి దాడిలో తీవ్రంగా గాయపడిన రాయ్ తను పూర్తిగా కోలుకోలేక నవంబర్ 15 1928న మరణించినాడు. అయితే ఈ విషయం బ్రిటిష్ పార్లమెంట్లో లేవనెత్తినప్పుడు లాలా లజపతిరాయ్ జలియన్వాలాబాగ్ లో జరిగిన లాఠీచార్జి వల్ల మరణించలేదని బ్రిటిష్ ప్రభుత్వం అట్టి వాదనను తిరస్కరించింది. ఈ విషయం భగత్ సింగ్ తీవ్రంగా కలిసి వేసింది నాటి నాటి చార్జి ఘటనకు సాక్షిగా ఉన్న భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యమైన నాయకుడైన లాలా లజపతిరాయ్ మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ప్రమాణం చేసి ఉన్నాడు. లాల లజపతిరాయ్ మరణానికి కారణమైన పోలీస్ సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కార్టును చంపాలని హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ సంస్థ నాయకులైన భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్ అందరూ కలిసి నిర్ణయం తీసుకున్నారు. 1928లో డిసెంబర్ 17న లాహోర్లో భగత్ సింగ్ రాజ్ గురు జయ గోపాల్ భాగ వతి చరణ్ లు కలిసి ఒక పథకం ప్రకారం జేమ్స్ ఏ స్కాట్ ను చంపాలనుకొని పొరపాటున డిప్యూటీ సూపరిండెంట్ అయినా జె పి సాండర్స్ ను కాల్చి చంపారు. ఎవరైతేనే బ్రిటిష్ ఏజెంట్ ఏ కదా అని అక్కడ నుంచి పారిపోయి రెండు రోజులు రహస్యంగా లాహోర్లో ఉండి అక్కడి నుంచి తప్పించుకొనుటకు ఒక పథకం ప్రకారం భగత్ సింగ్ గడ్డం చేసి తల బాగా తీసివేసి జుట్టు కత్తిరించుకొని సూటు బూటు వేసుకొని బ్రిటిష్ దొరల తయారయ్యాడు. భగత్ చరణ్ భార్య దుర్గాదేవి భగత్ సింగ్ భార్యగా మారింది తన రెండు నెలల కొడుకును వారి వెంట తీసుకొని రాజ్ గురు కూలిగా వేషం వేసి సూట్ కేస్ నెత్తిన పెట్టుకొని మరియు ఆజాద్, సుఖ్ దేవ్ లు సన్యాసులుగా వేషం మార్చి బ్రిటిష్ పోలీస్ కళ్ళుగప్పి రైలు ఎక్కి లాహోర్ నుండి వెళ్ళిపోయినారు. గాంధీజీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం మరియు చౌరీ చౌర ఘటనలతో ఉద్యమాలను నిలిపివేయడం లాంటి శాంతియుత ఉద్యమాలు, పద్ధతులు పట్ల కొంత అసహనంగా ఉన్న హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ నాయకులు రష్యా కమ్యూనిస్టు నాయకుడైన వ్లాదిమిర్ లెనిన్ నాయకత్వంలో 1917 అక్టోబర్ విప్లవంతో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా రష్యాలో సోషలిస్ట్ రాజ్యాన్ని స్థాపించి. కార్మికులకు మరియు రైతులకు అధికారాలను సంక్రమింప చేసిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేవలం బ్రిటిష్ వారిని వెళ్లగొట్టడం మాత్రమే కాకుండా దోపిడి లేని సంపూర్ణ స్వేచ్ఛ స్వతంత్రాలు కావాలని రైతులు మరియు కార్మికుల రాజ్యం రావాలని ధనిక పేద తేడాలు లేని సమ సమాజం రావాలని వారు బలంగా నమ్మారు. అహింస మార్గం కంటే విప్లవాత్మక మార్పులతో బలమైన పోరాటాలు నిర్మించడం ద్వారా బ్రిటిష్ వారిని దేశం విడిచి వెళ్లిపోయేలా చేయాలని వారు భావించారు. ఆంగ్లేయులను గడగడ లాడించేందుకు ఇంకా ఎలాగైనా బ్రిటిష్ వాళ్ళను దేశం నుండి వెళ్లగొట్టాలని మన స్వాతంత్ర కాంక్ష బ్రిటీష్ వారికి తెలియపరచాలని 1893లో ఫ్రెంచి ఉద్యమకారుడు ఎమిలీ హెన్రీ ఫ్రాన్స్ పార్లమెంటుపై బాంబు విసిరిన ఘటనను భగత్ సింగ్ స్ఫూర్తిగా తీసుకొని బాంబు తయారు చేసే బాధ్యత జతిన్ దాస్ కు అప్పగించాడు. పార్లమెంట్లో బాంబు వేసే బాధ్యత భగత్ సింగ్ మరియు బట్ కేశ్వర దత్ లు తీసుకున్నారు. 1929 ఏప్రిల్ 8న బట్టుకేశ్వర్ దత్ మరియు భగత్ సింగ్ ఇద్దరు కలిసి బ్రిటన్ పార్లమెంటులోకి వెళ్లి ఎవరికీ ప్రాణహాని కలగనటువంటి పొగ బాంబును వేసి పారిపోకుండా బ్రిటీష్ చెవిటి వారికి స్వరాజ్యం మా జన్మ హక్కు అని, అంధకారం అల్లకొల్లాలో భయంకరమైన బాంబు శబ్దంలో పార్లమెంట్లో కరపత్రాలు వెదజల్లారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" "సామ్రాజ్యవాద్ ముర్దాబాద్" అని దిక్కులు పెక్కటిల్లెల పార్లమెంట్ నందు నినాదాలు చేశారు బ్రిటిష్ వారు భారతీయులను అణిచివేయడానికి తీసుకొచ్చే నల్ల చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేస్తూ సందేశం ఇచ్చినారు. అప్పుడు బ్రిటిష్ వారు వారిని అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పెట్టారు. అక్కడి జైల్లో భారతీయ ఖైదీల పట్ల ఆంగ్లయ అధికారులు అవలంబిస్తున్న వివక్షత చర్యలను నిరసిస్తూ బ్రిటన్ ఖైదీలతో పాటు భారతీయ ఖైదీలను కూడా సమానంగా చూడాలని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని 116 రోజులు భగత్ సింగ్ నిరాహార దీక్ష చేసినాడు అప్పుడు భగత్ సింగ్ నిరాహార దీక్ష చేసే నాటికి అతని వయసు కేవలం 22 ఏళ్లు మాత్రమే ఆ వయసులోనే భగత్ సింగ్ ఎంత మొండివాడు ఈ ఘటన ద్వారా మనకి అర్థమవుతుంది. ఢిల్లీ జైలు నుంచి రాహుల్ జైలుకు భగత్ సింగ్ లాహోర్ లోనే బేరక్ నెంబర్ 15 లో ఒక చిన్న గదిలో ఉంచారు. 1929 సెప్టెంబర్ 12న కోర్టు ఆదేశంతో కొన్ని పుస్తకాలు తెల్ల పేపర్లు మరియు పెనులు భగత్ సింగ్ తెప్పించుకున్నాడు, ఆ జైల్లోనే నేనెందుకు "నాస్తికుని అయ్యాను" అనే పుస్తకాన్ని హేతుబద్ధంగా వ్రాసినాడు. 1931 మార్చి 23న భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ లకు బ్రిటిష్ న్యాయస్థానం ఖరారు చేసింది. అయినా చెరగని చిరునవ్వుతో చెక్కుచెదరని ధైర్యంతో ఆ చిన్ని జైలు గది 4 గోడల మధ్య పుస్తకాలతో గడుపుతూ ప్రపంచ మేధావులు వ్రాసిన పుస్తకాలను అధ్యయనం చేస్తూ మార్క్సిజం నుండి బుద్ధిజం వరకు అనేక సాహిత్యాలను అవపోసన పట్టినాడు. కారల్ మార్క్స్, ఎంగెల్స్ , టాల్ స్టాయ్, బెట్రన్ రస్సెల్ లార్డ్ బైరన్ ఉమర్ కయ్యుం జాన్సవర్ట్ మిల్ మొదలగు రచయితల కవితలు కొటేషన్లు తన పుస్తకాలు నోట్స్ నిండా నింపేవాడు సామ్రాజ్యవాద విశ్వభావం గురించి రాసుకున్నాడు. ఇంకా కొన్ని నిమిషాలలో భగత్ సింగ్ సుఖ్ దేవ్ రాజ్ గురు లను ఉరి తీసే సమయానికి భగత్ సింగ్ రాంప్రసాద్ బిస్మిల్లా యొక్క ఆత్మ కథ "దేశభక్తుని కోరిక" అనే పుస్తకం చదువుతున్న సమయంలో ఆంగ్లేయ అధికారి వచ్చి సర్దార్ జి మిమ్మల్ని ఉరి తీయడానికి ఆర్డర్ వచ్చింది లేవండి అన్నాడు. కానీ భగత్ సింగ్ అదరలేదు బెదరలేదు కాస్త ఆగండి ఒక విప్లవకారుడు మరొక విప్లవ కారుడితో సంభాషిస్తున్నాడు అంటూ పుస్తకంలో పూర్తిగా మునిగిపోయాడు, కొన్ని క్షణాల్లో ఉరి కంభం పై ప్రాణాలు గాలిలో కలిసిపోవడం ఖాయం అని తెలిసిన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ముగ్గురు కలిసి గుండె నిబ్బరంతో, నిర్మలమైన కళ్ళతో, నిచ్చలమైన చూపుతో, చెదరని చిరునవ్వులతో తోటి ఖైదీలకు వీడ్కోలు చెప్పి ఉరితాడును ముద్దాడటం భగత్ సింగ్ కె దక్కింది. (బైరం ప్రసాదరావు ఫ్రీలాన్స్ జర్నలిస్టు నేలకొండపల్లి)

# ఉరికొయ్యను ముద్దాడిన వీరుడు భగత్ సింగ్

## కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ జిల్లా మార్చి23 మీడియా టుడే న్యూస్ :**

కరీంనగర్ లో భగత్ సింగ్,వర్ధంతి వేడుకలుభగత్ నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పలువురు కార్పోరేటర్లతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ. 23 ఏళ్ళ వయస్సులోనే దేశం కోసం ఇంక్విలాల్ జిందాబాద్ అంటూ ఉరి కొయ్యను ముద్దాడిన దీరాశాలీ. సమానత్వం ఉన్న సమాజం రావాలని కళలుకన్న వ్యక్తి . స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష్ వారి చేతిలో ఉరితీయబడిన భగత్ సింగ్ మరణం రోజును షహీద్ దివస్ గా జరురుకుంటామని,భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను అర్పించిన విప్లవ వీరుడు, ఒక మహోన్నత త్యాగమూర్తి. భగత్ సింగ్ కేవలం ఒక్క తుపాకీ పట్టిన విప్లవకారుడు మాత్రమే కాదు, గొప్ప మేధావి. వివక్ష లేని పోరాట పటిమ కలిగిన మహనీయుడు. మన యువత ఆయన పోరాట పటిమను, క్రమశిక్షణను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. భగత్ సింగ్ దేశభక్తి అందరికీ ఆదర్శప్రాయం.. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వంటి అమరవీరుల బలిదానాల వల్లే నేడు మనం ఈ స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మాసం గణేష్, భారీ అపర్ణ, జితేంధర్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, జితేంధర్, కొమురయ్య, పొన్నం లక్ష్మి మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

**దంత వైద్యురాలు వనిత**

**మల్లన్నపేటలో ఉచిత దంత వైద్య శిబిరం**




**జగిత్యాల, మార్చి 22: మీడియా టుడే.**

గొల్లపల్లి మండల్. రిపోర్టర్ ( సట్టా రాజశేఖర్) దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని జగిత్యాలకు చెందిన సృజన డెంటల్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్. వనిత అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో డా. సృజన డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వనిత ఉచిత దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజలకు దంత పరీక్షలు చేసి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి సుమారు 100 మంది ప్రజలు దంత వైద్య సేవలకు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా వైద్యులు వనిత మాట్లాడుతూ ప్రతిరోజూ దంత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మరింతగా నిర్వహించేందుకు నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ - మల్లారెడ్డి , నాయకులు అవారీ చందు,కడమండ వెంకటి,గ్రామ యువకులు,ప్రజలు, తదితరులు మాన్‌కైండ్ ప్రతినిధి దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా, పొగాకు విక్రయాలపై చర్యలు

## గీసుగొండలో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.**

గీసుగొండ, మండలం నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ గుట్కా, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తిపై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గీసుగొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి (35), మారుతి ఇంటర్నెట్ అండ్ జనరల్ స్టోర్స్ నిర్వహిస్తూ, ప్రభుత్వ నిషేధిత గుట్కా మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందింది. ముఖ్యంగా విద్యాసంస్థలకు సమీపంలోనే ఈ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేపట్టారు. ఈ మేరకు సంబంధిత దుకాణంపై తనిఖీలు నిర్వహించగా, షాపులో గుట్కా మరియు ఇతర పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని, సుమారు రూ. 12,190 విలువైన నిషేధిత వస్తువులను సీజ్ చేశారు. ఈ ఘటనపై నిందితుడు బొల్లం బిక్షపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ చర్యలను గీసుగొండ సిఐ డి. విశ్వేశ్వర్ పర్యవేక్షణలో చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# గాలికుంటు నివారణ టీకాలు



**రాయికల్-మీడియా టుడే-మార్చి 23:**

రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో ప్రాథమిక పశువైద్య కేంద్రం భూపతిపూర్ ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల మల్లేశం, ఉప సర్పంచ్ మరుపాక నారాయణ, వైద్య సిబ్బంది మహమ్మద్ ఆజం ఖాన్, ఎల్ఎస్ఏ గంగాచారి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఖాలిక్, సంతోష్, బుచ్చన్న, రైతులు గణపతి, జీవన్, గంగారెడ్డి, రాజారెడ్డి, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలన అందరి బాధ్యత

## 95-95-99 లక్ష్య సాధనకు కృషి చేయాలి: డాక్టర్ అరుణ్ జోషి




**వరంగల్,జిల్లా బ్యూరో మార్చి 23,మీడియా టుడే.**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు గారి ఆదేశాల మేరకు, నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాఈ సందర్భంగా డాక్టర్ అరుణ్ జోషి మాట్లాడుతూ, ఎయిడ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (౧+ూాాజూా) కమిషనర్ ఆదేశాల మేరకు 95-95-99 లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రతి సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి గర్భిణికి మొదటి మూడు నెలలలోపే ఎయిడ్స్, సిఫిలిస్, హెచ్‌బీఎస్ఏజీ (ఎదీరూస్త్ర) పరీక్షలు 100 శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరంగల్ జిల్లాను "సురక్షిత్ ప్లస్" జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం, పరీక్షలు సమయానికి నిర్వహించడం, చికిత్స అందుబాటులో ఉంచడం ద్వారా మాత్రమే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నాకో ప్రతినిధి సెల్వం, ఎంజీఎం వరంగల్, వర్ధన్నపేట, నర్సంపేట ఐసీటీసీ సిబ్బంది మరియు పలు ఎన్‌జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోడు భూముల కోసం 40 ఏళ్ల పోరాటం

**న్యాయం కోసం ఎదురుచూస్తున్న అశోక్ నగర్ మైనార్టీలు**

**-తరతరాలుగా సాగు చేస్తున్న భూమిపై హక్కు లేకుండా జీవనం**





**వరంగల్ జిల్లా బ్యూరో, మార్చి 23, మీడియా టుడే:**

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పరిధిలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు గత సుమారు 40 ఏళ్లుగా చిలకమ్మ నగర్ శివారు ప్రాంతంలో పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాయి. ఈ భూములే వారి జీవనాధారం, వారి కుటుంబాల భవిష్యత్తుకు ఆధారం. కానీ ప్రస్తుతం ఆ భూములపై హక్కు లేకుండా జీవించడం వారికి తీవ్ర అనిశ్చితిని తెచ్చిపెట్టింది.-2014లో తీసుకున్న నిర్ణయం -- కుటుంబాల జీవనాధారానికి పెద్ద దెబ్బ-గత ప్రభుత్వం 2014లో పోడు భూముల సాగుపై ఆంక్షలు విధించడంతో ఈ కుటుంబాల జీవితాలు ఒక్కసారిగా మారిపోయాయి. అప్పటి వరకు పంటలు పండించి జీవనం సాగించిన వారు ఒక్కసారిగా ఉపాధి కోల్పోయి ఆర్థికంగా కుదేలయ్యారు.

**-ఫారెస్ట్ అధికారుల అడ్డంకులు -- కేసులు, వేధింపులు-**

పోడు సాగును అడ్డుకునేందుకు ఫారెస్ట్ అధికారులు పలు చర్యలు తీసుకున్నారు. బాధితులపై కేసులు నమోదు చేయడం, సాగు చేసుకోవడాన్ని అడ్డుకోవడం వంటి చర్యలు తీసుకోవడంతో ఈ కుటుంబాలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాయి. రోజువారీ జీవితం భయాందోళనల మధ్య కొనసాగుతోంది.

**-రెవెన్యూ -- ఫారెస్ట్ విభాగాల నిర్లక్ష్యం-**

సంవత్సరాలు గడుస్తున్నా, అధికారుల వైపు నుంచి స్పష్టమైన పరిష్కారం కనిపించకపోవడం బాధితులను మరింత నిరాశకు గురిచేస్తోంది. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా వారి సమస్య మాత్రం అలాగే మిగిలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-కుటుంబాలపై తీవ్ర ప్రభావం -- పెద్దలను కోల్పోతున్న బాధితులు-**

ఈ సమస్య వల్ల కొన్ని కుటుంబాల్లో పెద్దలు తీవ్ర ఒత్తిడికి గురై మరణించిన ఘటనలు కూడా ఉన్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో కుటుంబాలు మరింత కష్టాల్లో పడిపోయాయి.

**-పోడు భూమి తప్ప మరే జీవనాధారం లేదు-**

అశోక్ నగర్ గ్రామంలోని ఈ మైనార్టీ కుటుంబాలకు పోడు భూమి తప్ప మరే భూమి లేదు. ఇతర ఆదాయ వనరులు లేకపోవడంతో వారు పూర్తిగా ఈ భూములపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు.

**-చెప్పులు అరిగేలా తిరిగినా పరిష్కారం లేదు-**

సమస్య పరిష్కారం కోసం బాధితులు ఎన్నోసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు. అధికారులు, ప్రజాప్రతినిధులను కలిశారు. అయినా సరే, వారి సమస్యకు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదు.

**-మహిళల కన్నీళ్లు -- పిల్లల భవిష్యత్తు అంధకారం-**

బాధిత కుటుంబాల మహిళలు కన్నీటి పర్యంతమై తమ పరిస్థితిని వివరించారు. పిల్లల చదువు, కుటుంబ భవిష్యత్తు అన్నీ ఈ సమస్యతో ప్రమాదంలో పడిపోయాయని వాపోతున్నారు.

**-పోడు భూమి పోరాటానికి గ్రామస్తుల మద్దతు పెరుగుతోంది-**

ఈ పోరాటంలో బాధిత ముస్లిం మైనార్టీ కుటుంబాలకు గ్రామస్థుల నుంచి గట్టి మద్దతు లభిస్తోంది. వారి సమస్య నిజమని, వారికి న్యాయం జరగాలని స్థానికులు బహిరంగంగా మద్దతు తెలుపుతున్నారు.

**-ప్రస్తుత ప్రభుత్వం స్పందించాలన్న గ్రామస్థుల డిమాండ్-**

ఈ నేపథ్యంలో ఇప్పటి ప్రభుత్వం అయినా స్పందించి, తక్షణమే ఈ మైనార్టీ కుటుంబాలకు న్యాయం చేయాలని పలువురు గ్రామస్థులు గట్టిగా కోరుతున్నారు. ఇక ఆలస్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**-కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు-**

సోమవారం ఉదయం బాధితులు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారిని కలిసి తమ సమస్యను వివరించారు. గ్రీన్ పోడు భూముల అంశంపై అర్జీ సమర్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**-"పరిశీలించి న్యాయం చేస్తాం" -- కలెక్టర్ హామీ-**

బాధితుల వినతిని స్వీకరించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద గారు సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో బాధితుల్లో కొంత ఆశ చిగురించింది.

**-హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్-**

బాధితులు తమ పోడు భూములను తిరిగి అప్పగించి, చట్టబద్ధమైన హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదే వారి ప్రధాన డిమాండ్‌గా నిలిచింది.

**-హైకోర్టు ఆదేశాలను పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు?-**

పోడు భూముల విషయంలో గత 40 ఏళ్లుగా హైకోర్టు పలు దఫాలుగా ఫారెస్ట్ అధికారులను వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ, అధికారులు సరైన రిప్లై ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-వేదనలు వినిపించినా కనికరం లేని వ్యవహారం-**

పేద ముస్లిం మైనార్టీ కుటుంబాలు పలుమార్లు అధికారులను వేడుకున్నా, వారి సమస్యలపై కనీసం కనికరం చూపలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. తమ బాధను అర్థం చేసుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-న్యాయం జరగకపోతే ఉద్యమం తీవ్రతరం చేసే హెచ్చరిక**

సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని బాధితులు హెచ్చరిస్తున్నారు. తమ హక్కుల కోసం చివరి వరకు పోరాడతామని స్పష్టం చేస్తున్నారు.

**-ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి -- వెంటనే చర్యలు అవసరం**


ఈ ఘటనతో ప్రభుత్వం, అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పటికైనా మానవత్వంతో స్పందించి ఈ నిరుపేద మైనార్టీ కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





# రాయినిగూడెం వద్ద రోడ్డు ప్రమాదం

**కారు--ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రయాణికులకు గాయాలు**



**(మీడియా టుడే గరిడేపల్లిమార్చి23 )**

గరిడేపల్లి పరిధిలోని రాయినిగూడెం గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జి సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కారు మరియు ట్రాక్టర్ ఢీకొనడంతో కారులో ఉన్న ప్రయాణికులకు గాయాలు అయినట్లు సమాచారం.వివరాల ప్రకారం, ట్రాక్టర్ రైస్ మిల్లు లోపలికి వెళ్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న కారు అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం తీవ్రతతో కారులో ఉన్న వారికి గాయాలు తగిలాయి.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందుతున్నట్లు తెలిసింది. ట్రాక్టర్ డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం. టాక్టర్ నెంబర్ ( టీఎస్29టీ 2444) కార్ నెంబర్(ఏపీ 20 ఏ యు 3708) గా గుర్తించారు,ప్రమాదం కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. స్థానికులు స్వయంగా ట్రాఫిక్‌ను నియంత్రించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు.ఈ ఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ బ్రిడ్జి వద్ద వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు. తరచూ ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.
మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది

# ఉచిత కంటి పరీక్షలు



**( మీడియా టుడే గరిడేపల్లి)**

లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో అబ్బిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉచిత కంటి పరీక్షా వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు.ఈ శిబిరాన్ని సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఫణి నిర్వహించారు .గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఎడవల్లి కమలమ్మ తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫణి ,హాస్పిటల్ మానేజ్మెంట్ బృందం క్లబ్ సభ్యులు డి,బాల వెంకటేశ్వర్లు,జి.షావయ్య,త్రిపురంసుధాకరరెడ్డి,బెజ్జం స్వరూప ,సిబ్బంది,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో అబద్దాలను నిజం చేయలేరు

**424 హామీల అమలు సంగతేంది : బీజేపీ**



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 23 )**

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టాలన్న కుటీల పన్నాగంతో 6 గ్యారెంటీ ల పేరుతో 424 హామీల అమలుపరిచే సంగతేందో తేల్చాలని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న గరిడేపల్లి భాజపా నాయకత్వాన్ని స్థానిక ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం దారుణమైన దుశ్చర్యని భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,, టెలికాం అడ్వైజర్ కమిటీ మాజీ బోర్డు మెంబర్ పోకల వెంకటేశ్వర్లు అక్రోషించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వారు మాట్లాడుతూ తుగ్లక్ పాలనలా బీఆర్ఎస్ పాలన కొనసాగిందని. వారి కంటే మేమేం తక్కువ అన్నట్టు కాంగ్రెసోళ్లు ఔరంగజేబు పాలనను మైమరిపిస్తున్నారని మండిపడ్డారు. జాబు క్యాలెండర్ జారిపోయిందని, దివ్యాంగ వృద్ధుల కొత్త పెన్షన్లు మూగబోయాయని, విద్యార్థినిల స్కూటీలు గల్లంతయ్యాయని, మహిళలకు చేయూత మంటగలిసిందని, కౌలు రైతుల పథకం కాలగర్భంలో కలిసిశీదని, నిరుద్యోగ భృతి కి నివాళులర్పించారని, కళ్యాణ లక్ష్మి పథకం కథమైశీది, అంగన్వాడీల జీవితం అన్యాక్రాంతం ఇలా చెప్పుకుంటూ పోతే చేంతాడంత హామీల అమలు సంగతేందో తేల్చాలన్నారు. అన్నిశీటికంటే ముఖ్యమైన హామీలలో ఒకటైన తెలంగాణ మలిదశపోరాట యోధుల గుర్తింపు, ఇంటి స్థలం, పింఛన్లు ఇస్తామని ఎన్నికల హామీలో పొందుపరిచి నేడు కెసిఆర్ లా వెన్నుపోటు రాజకీయాలకు బాటలు పరుస్తున్న రేవంత్ సర్కారు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో భాజపా మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు, పొనుగోడు మత్స్య సహకార సంఘం ఉపాధ్యక్షులు షేక్ మీరా, జిల్లా నాయకులు రావుల ఆంజనేయులు, మండల నాయకులు పాతకోటి సైదిరెడ్డి తదితరులున్నారు.

# వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన తప్పనిసరి

**- జిల్లా పంచాయతీ అధికారి మధుసూదన్**



**జగిత్యాల జిల్లా మార్చి 23 : మీడియా టుడే రిపోర్టర్( సట్టా రాజశేఖర్)**

జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని రైతు వేదికలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. రెండు విడతలుగా నిర్వహించే ఈ శిక్షణలో భాగంగా, మొదటి విడతలో సోమవారం నుండి 26వ తేదీ వరకు 15 గ్రామాలకు చెందిన 130 మంది వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నారు.?ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) మధుసూదన్, ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ రవిబాబు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.? పంచాయతీరాజ్ చట్టం, వార్డు సభ్యుల విధులు, అధికారాలు, బాధ్యతలు మరియు గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర వంటి 16 ప్రధాన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించనున్నారు.?రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో ఇతర శాఖల అధికారులతో గ్రామస్తులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు.పంచాయతీ ఆదాయ వనరులు, నిధుల వ్యయం వంటి విషయాలపై ప్రతి సభ్యుడు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.?మొదటి విడతలో 15 గ్రామాల సభ్యులకు శిక్షణ పూర్తి కాగా, మిగిలిన 14 గ్రామాల వార్డు సభ్యులకు ఏప్రిల్ మాసంలో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి విమల, మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు,పొలాస గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా, పొగాకు విక్రయాలపై చర్యలు

**గీసుగొండలో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు**

**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.**

గీసుగొండ, మండలం నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ గుట్కా, పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తున్న వ్యక్తిపై గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గీసుగొండ మండలం వంచనగిరి గ్రామానికి చెందిన బొల్లం బిక్షపతి (35), మారుతి ఇంటర్నెట్ అండ్ జనరల్ స్టోర్స్ నిర్వహిస్తూ, ప్రభుత్వ నిషేధిత గుట్కా మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందింది. ముఖ్యంగా విద్యాసంస్థలకు సమీపంలోనే ఈ ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు



దాడి చేపట్టారు.ఈ మేరకు సంబంధిత దుకాణంపై తనిఖీలు నిర్వహించగా, షాపులో గుట్కా మరియు ఇతర పొగాకు ఉత్పత్తులు లభ్యమయ్యాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకుని, సుమారు రూ. 12,190 విలువైన నిషేధిత వస్తువులను సీజ్ చేశారు.ఈ ఘటనపై నిందితుడు బొల్లం బిక్షపతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ చర్యలను గీసుగొండ సిఐ డి. విశ్వేశ్వర్ పర్యవేక్షణలో చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

# గిరిజనులపై బడ్జెట్ లో ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**నీలా హేమ్ల నాయక్ తీవ్ర విమర్శలు**



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 23)**

గిరిజన సబ్ ప్లాన్ నిధుల మళ్లింపుపై గిరిజనుల ఆగ్రహం.రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతాము డిమాండ్ .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ గిరిజనుల పట్ల తీవ్ర అన్యాయం జరిగేలా ఉందని హుజుర్నగర్ మ జి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్ఎస్‌పిహెచ్ లంబాడకుల పోరాట సమితి గుగులోతు నీలా హేమ్ల నాయక్ ఘాటుగా విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సమాజం ఈ బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తితో ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధిని పక్కనపెట్టి, వారిని కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూస్తోందని ఆయన ఆరోపించారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా కేటాయించాల్సిన గిరిజన సబ్ ప్లాన్ నిధులను సరైన విధంగా వినియోగించకుండా, ఇతర అవసరాలకు మళ్లించే ప్రయత్నం జరుగుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఇది గిరిజనుల హక్కులను కాలరాసే చర్యగా ఆయన తీవ్రంగా అభివర్ణించారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి, బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయకపోవడం బాధాకరమని హేమ్ల నాయక్ అన్నారు. గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన పథకాలు కేవలం కాగితాలపైనే పరిమితమవుతున్నాయని ఆయన విమర్శించారు.ఇకపై గిరిజనుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. గిరిజనుల హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రతి గిరిజన కుటుంబానికి చేరవేసి, అందరినీ ఐక్యంగా పోరాటానికి సిద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని, గిరిజన సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా గిరిజనుల అభివృద్ధికే వినియోగించాలనే డిమాండ్‌ను ఆయన పునరుద్ఘాటించారు.

# మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్‌కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 23:**

కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ కి ప్రేమ్ నగర్ బీ బ్లాకు సీనియర్ నాయకులు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన కార్యాలయానికి వెళ్లి శాలువా అందజేసి, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీనియర్ నాయకులు, రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత, శాంతి, సోదరభావాన్ని పెంపొందించే పవిత్రమైన సందర్భంగా పేర్కొన్నారు. హమీద్ పటేల్ కొండాపూర్ అభివృద్ధికి చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు. రంజాన్ పండుగ శుభాకాంక్షలు స్వీకరించిన హమీద్ పటేల్ , ప్రేమ్ నగర్ బీ బ్లాకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ నగర్ బీ బ్లాకు సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, డా. రమేష్ గౌడ్, గిరి గౌడ్,



వెంకటేష్ యాదవ్, బీ. రాజు, రాజిరెడ్డి, సైదులు, మన్యం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరంపై దాడి

**కేసు నమోదు చేసిన గీసుగొండ పోలీసులు**



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.**

గీసుగొండ: మండల పరిధిలోని గొర్రె కుంట గ్రామ శివారులో అక్రమంగా గుడుంబా తయారీ జరుగుతున్నట్టు అందిన సమాచారం మేరకు గీసుగొండ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో నందనాయక్ తండాకు చెందిన భూక్యా శంకర్ (తండ్రి: సేవ) అనే వ్యక్తి గుడుంబా తయారు చేస్తున్నట్టు గుర్తించారు.పోలీసులు స్థావరాన్ని తనిఖీ చేయగా సుమారు 600 లీటర్ల గుడుంబా పానకాన్ని అక్కడే ధ్వంసం చేసి, అదనంగా 5 లీటర్ల సిద్ధమైన గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పోలీసులు వెల్లడించిన ప్రకారం గుడుంబా వంటి అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయం చట్ట విరుద్ధం. గుడుంబా సేవించడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, ప్రాణాపాయం, మరణాల వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.అక్రమ మద్యం తయారీ లేదా విక్రయాలపై సమాచారం ఉన్న ప్రజలు సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అధికారులు తెలిపారు.

## మక్కా మదీనాలో ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతలతో పాటు మనసుకు ప్రశాంతత

**శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి సౌదీ ఎయిర్ లైన్స్ విమానంలో బయలుదేరిన ఉమ్రా బృందం..**

**ఆల్ ఇండియా విజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ...**




**మీడియా టుడే శంషాబాద్ మార్చి 23,**

శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి సౌదీ ఎయిర్ లైన్స్ కు చెందిన విమానంలో ఇస్లామిక్ మతస్థులు ఆల్ విజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో ఉమ్రా యాత్ర చేసుకోవడానికి 50 మందికి పైగా బయలుదేరారు. ఈ యాత్రలో తెలంగాణ రాష్ట్రంలోని తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు ఆంధ్రప్రదేశ్ కర్నూలు వాసులు ఉన్నారు. యాత్రికులకు కుటుంబ సభ్యులు బంధుమిత్రువులు వీడ్కోలు పలికారు. ఆల్ విజన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. పుణ్యక్షేత్రాలను సందర్శించడం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని సంవత్సరానికి ఒక్కసారైనా మక్కా మదీనా లాంటి పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలని సూచించారు. మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తే దైవచింతనతో పాటు మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ 15 రోజుల పాటు మక్కా మదీనాలలో ఉపవాస దీక్షలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తామన్నారు.

## ఘనంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పుట్టినరోజు వేడుకలు



**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చి 23:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్‌రామ్‌గూడలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రఘునందన్ రావు ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని, ఆయనకు ఆయురారోగ్యాలతో పాటు మరిన్ని విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్,అరుణ్ గౌడ్,సుమన్, రంగస్వామి,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

**రాయికల్ మీడియా టుడే-మార్చి 23:**



రాయికల్‌లో తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల రైతు నాయకులు ఏలేటి జలంధర్ రెడ్డి సోమవారం ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పిలుపు మేరకు వరికి ప్రత్యామ్నాయంగా మండలంలోని 32గ్రామల రైతులు సుమారు 4,000 నుండి 5,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేపట్టారు. పంట కోతకు వస్తున్న తరుణంలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో.... తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సి వస్తుందని...రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని కోరినట్లు తెలిపారు. రైతు నాయకులు తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో గరిడేపల్లిలో ఉచిత కంటి పరీక్షలు

**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 23)**




గరిడేపల్లిగ్రామపంచాయతీ ఆఫీస్ లో ఉచిత కంటి పరీక్షా వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరాన్ని సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చేమంతి గారు నిర్వహించారు .గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు మరియు అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చామంతి ,హాస్పిటల్ మానేజ్మెంట్ బృందం క్లబ్ సభ్యులు డి,బాల వెంకటేశ్వర్లు ,జి.షావయ్య,( తిపురంసుధాకరరెడ్డి, సిబ్బంది,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు ?.

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టం చేయాలి

### - ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్




**వలిగొండ మార్చి 23 మీడియా టుడే**

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ-సిపిఐ, అఖిలభారత యువజన సమాఖ్య-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారి కూడలి వద్ద కామ్రేడ్ మారోజు నరసింహ చారి అధ్యక్షతన భగత్ సింగ్ ,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95 వర్ధంతి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయసులోనే తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలను అర్పించడం జరిగినది అని అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇంకా హార్దిక, అసమానతలు వివక్షల కొనసాగుతూనే ఉన్నాయని వీటి పైన యువత పోరాడాలని అసమానతలు లేని సమాజం నిర్మాణం చేయాలని అన్నారు.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూలి బ్రిటిష్ కు వ్యతిరేకంగా ఉద్యమించి ఈ దేశ స్వతంత్రం కోసం ఉరికంబన్నీ ముద్దాడిన ఈ గొప్ప స్వాతంత్ర పోరాట యోధులు భగత్ సింగ్ రాజు గురు సుఖ్ దేవులు అని,వారి ఆలోచన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని, యువత చెడుదారులకు గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ చట్టం చేసి పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శీలం స్వామి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ ల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ఈ సమాజం కోసం పనిచేయాలని, అదేవిధంగా ఈ దేశ రాజకీయాల్లోకి యువత రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు పోలేపాక యాదయ్య,పులిపల్పుల మల్లేశం,గుండెగాని నాగరాజ్,కట్ల యాదగిరి, మచ్చ లక్ష్మీనారాయణ, కనకబోయిన ఆంజనేయులు,తాలూకా యాదగిరి, కనకబోయిన నందు, తదితరులు పాల్గొన్నారు

## ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులు

**రాయికల్-మీడియా టుడే-మార్చి 23:**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఎక్సప్లోర ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబర్చారు. రీజినల్(స్టేట్) స్థాయిలో ప్రజ్వల్ మొదటి ర్యాంకు, శ్రవణ్ రెండవ ర్యాంకు సాధించారు. వీరికి ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం ప్రిన్సిపాల్, డైరెక్టర్ తిరుపతి రావు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.




# చట్ట విరుద్ధమైన అరెస్టును ఖండిస్తున్నాం

### బిజెపి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్

**( మీడియా టుడే గరిడేపల్లి మార్చ్ 23 )**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం బిజెపి నాయకులు అక్రమ అరెస్టులు కేసులు బనాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చినారు అందులో భాగంగా ఈరోజు ఉదయం 5 30 నిమిషాలకు మమ్ముల్ని గరిడేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు ఈ అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా ప్రజల తరపున ఉద్యమాలు ప్రజా పోరాటాలు చేపడతాము బిజెపి గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడపూ వెంకటేశ్వర్లు అన్నారు అరెస్ట్ అయిన వారిలో బిజెపి జిల్లా కౌన్సిల్స్ సభ్యులు నర్సింగ్ అంజయ్య గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్పాటి రాజు మండల ఉపాధ్యక్షుడు నర్సింగ్ నాగ సైదులు నర్సింగ్ వినయ్ కీత రమేష్ నర్సింగ్ వెంకన్న అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు



## టిటిడి కార్యాలయంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ అంకురార్పణ

### -పసుపు కొమ్ములు కొట్టి అక్షింతలు కలిపిన మహిళా భక్తులు




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి** ఈ నెల 27వ తేదీన స్థానిక టీటీడీ ఆవరణలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక టీటీడీ కార్యాలయంలో శ్రీ సీతారా మచంద్ర కళ్యాణ మహోత్సవ అంకురార్పణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో కార్యక్రమ కర్తలు టిటిడి జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి దంపతులు, మందడపు శంకర్ రెడ్డి దంపతులు, బోయినపల్లి కోటిరెడ్డి దంపతులు, తదితర దంపతులు శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం అంకురార్పణ పూజ పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. అయ్యవారు లక్ష్మీనారాయణ చేత ఈ కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మం ఇస్కాన్ నుండి, రఘునాథపాలెం బాలాంజనేయ స్వామి దేవాలయం నుండి, ద్వారకా నగర్లోని శ్రీకృష్ణ మందిరం నుండి గోటి తలంబ్రాలు సేకరించి కమిటీ వారు చేసిన తలంబ్రాల తో కలిపారు. అయ్యవారు గణపతి పూజ పుణ్యావహచనం పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం మహిళా భక్తులు పసుపు కొమ్ములు కొట్టి, అక్షింతలు కలిపారు. శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మండలి కమిటీ సభ్యులు మందడపు శంకర్ రెడ్డి, కొండేటి గోపి, కర్నాటి రామకృష్ణారెడ్డి, బోయినపల్లి కోటిరెడ్డి, ఉప్పల సత్యనారాయణ రెడ్డి, పబ్బరాజు అచ్యుత రామారావులతోపాటు, టీటీడీ హిందూ ధర్మ ప్రచార కార్యకర్త పిలక నాగేందర్ రెడ్డి, భక్తులు శ్రీదేవి, వనం అప్పాజీ తదితరులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# మొక్కలు నాటడంతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యం

**రాయికల్-మీడియా టుడే-మార్చి 23:**

మొక్కలు నాటడంతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని ప్రధానోపాధ్యాయులు కిరణ్ అన్నారు. రాయికల్ మండలం అల్లిపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రపంచ జల దినోత్సవం...ప్రపంచ వాతావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు రవి కుమార్ లు నీటి సంరక్షణ, వాతావరణ సంరక్షణ గురించి మాట్లాడుతూ ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వాడుకోవాలని, భూగర్భ జల మట్టాలను పెంచేందుకు ఇంకుడు గుంతల ఏర్పాటు అవసరమని అన్నారు. మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమని... విద్యార్థులు చిన్నతనం నుండే పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలని, నీటిని వృధా చేయకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ సభ్యులు,




ఉపాధ్యాయులు వసంతరావు, రాజశేఖర్, మహేష్, ఆనంద్, రాజన్న, రజిత, మల్లారెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో కొత్త విద్యుత్ సదుపాయాల కోసం వినతి పత్రం

**వరంగల్:జిల్లా బ్యూరో మర్చి 23,మీడియా టుడే.**

నల్లబెల్లి మండలం ముద్చుకల్లపల్లి గ్రామంలో విద్యుత్ సౌకర్యాలను మెరుగుపర్చాలని కోరుతూ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ గారు కన్స్ట్రక్షన్ డివిజన్ డి.ఇ., ఎన్‌పీడీసీఎల్ వరంగల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తమ గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కొత్త ఎలక్ట్రిక్ పోల్స్ ఏర్పాటు చేయడం మరియు కొత్త కేబుల్ లైన్లు వేయాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన డి.ఇ. జాటోతు హర్జి గారు సమస్యను పరిశీలించి, త్వరలోనే శాంక్షన్ చేయించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల స్పందనపై సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ గారు కృతజ్ఞతలు తెలియజేస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు.





## రాజ్ ప్రేమలో సాంత్వన

నాగచైతన్యతో విడాకుల అనంతరం దాదాపు నాలుగేళ్ల పాటు సమంత జీవితం అనేక ఒడిదుడుకులతో సాగింది. ముఖ్యంగా అరుదైన మయోసైటిస్ వ్యాధి బారిన పడటం అశనిపాతంలా మారింది. అయితే ఈ కష్టాలన్నింటిని ధైర్యంగా ఎదుర్కొంది సమంత. మిత్రులు, శ్రేయోభిలాషుల అండతో తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చింది. గత ఏడాది దర్శకనిర్మాత రాజ్ నిడిమోరుతో రెండో వివాహం తర్వాత నూతనోత్తేజంతో కనిపిస్తున్నది సమంత. ఈ నేపథ్యంలో విడాకుల అనంతరం తన మానసిక పరిస్థితి గురించి, రాజ్ నిడిమోరుతో రెండో పెళ్లి తర్వాత పొందిన సాంత్వన గురించి సమంత సోషల్‌మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టింది. 'విడాకుల అనంతరం ఒక్కసారిగా జీవితమంతా శూన్యంలా అనిపించింది. ఇకముందు ఒకరిపై ఆధారపడి జీవితాన్ని కొనసాగించొద్దనే నిర్ణయానికొచ్చాను. కానీ విధి మరోలా తలచింది. రాజ్‌తో స్నేహం, అతను పంచిన ప్రేమాభిమానాలు నాకు కొత్త జీవితాన్ని పరిచయం చేశాయి. అతని సాంగత్యంలో ఇప్పుడు మరింత ఉన్నతమైన వ్యక్తిగా పరివర్తన చెందాను' అని చెప్పుకొచ్చింది సమంత. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. సమంత తెలుగులో నటిస్తూ నిర్మించిన 'మా ఇంటి బంగారం' మే 15న ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే.

## శ్రీలీలని పలకరిస్తున్న వరుస ఫ్లాపులు..

### అయిన కూడా ఏకంగా స్టార్ హీరో సరసన ఛాన్స్?



సౌత్ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్లలో అచ్చ తెలుగమ్మాయిగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల వరుస అవకాశాలతో దూసుకుపోతోంది. ఎనర్జీ, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో తక్కువ సమయంలోనే ఆమె మంచి గుర్తింపు సంపాదించింది. రవితేజతో చేసిన ధమాకా ద్వారా తెలుగులో తొలి భారీ హిట్ అందుకున్న ఈ బ్యూటీ, హిట్లు--ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుసగా ఛాన్సులు దక్కించుకుంటూ బిజీగా మారింది. తన టాలెంట్‌తో నిర్మాతల దృష్టిని ఆకర్షిస్తూ కమర్షియల్ సినిమాల్లో ప్రత్యేక ఇమేజ్‌ను నిర్మించుకుంది. టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించిన శ్రీలీల, మాస్ ఎంటర్‌టైనర్ల నుంచి లవ్ స్టోరీల వరకు విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌ను విస్తరించుకుంటోంది. ఇదే సమయంలో కోలీవుడ్‌పైనా దృష్టి సారించింది. శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కిన పరాశక్తి చిత్రంతో తమిళ ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, అక్కడ కూడా అవకాశాలు అందుకుంటోంది. ఇక తాజాగా ధనుష్ హీరోగా రాజ్ కుమార్ పెరియాసామి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఐ55' (వర్కింగ్ టైటిల్) ప్రాజెక్ట్‌లో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని వండ్ బార్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో సాయి పల్లవి కూడా కీలక పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమా ద్వారా కోలీవుడ్‌లో తన స్థానం మరింత బలపరచుకోవచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ విషయంలో శ్రీలీల పేరు గట్టిగా వినిపిస్తోంది. తమిళ స్టార్ అజిత్ కుమార్ హీరోగా తెరకెక్కనున్న కొత్త చిత్రంలో ఆమె హీరోయిన్‌గా ఎంపికయ్యే అవకాశముందని టాక్ నడుస్తోంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత రేసింగ్‌పై దృష్టి పెట్టిన అజిత్, అదే చిత్ర దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తో మరోసారి చేతులు కలపబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని చెబుతున్నారు. ఈ సినిమాలో అజిత్‌కు సమానంగా బలమైన మహిళా పాత్ర ఉండేలా కథను డిజైన్ చేస్తున్నారని కోలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ పాత్ర కోసం శ్రీలీల పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఈ కాంబినేషన్ కుదిరితే, శ్రీలీల కెరీర్‌లో ఇది కీలక మైలురాయిగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ విషయంపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ సోషల్ మీడియాలో అజిత్-శ్రీలీల కాంబినేషన్‌పై చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## బాఫ్టాలో 'బూంగ్' సంచలనం

### మణిపురి సినిమాకు దక్కిన అరుదైన గౌరవం




ప్రపంచ సినీ వేదికపై భారతీయ సినిమాకు అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్టాత్మక బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టీవీ ఆర్ట్స్‌లో (బాఫ్టా) మణిపురి చిత్రం 'బూంగ్' పురస్కారాన్ని గెలుచుకుంది. బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ కేటగిరీలో ఈ చిత్రాన్ని ఎంపిక చేశారు. ఈ విభాగంలో పురస్కారాన్ని అందుకున్న తొలి భారతీయ సినిమాగా 'బూంగ్' చరిత్ర సృష్టించింది. లక్ష్మీ ప్రియా దేవి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఫర్హాన్ అక్తర్ నిర్మించారు. గుగున్ కిప్జెన్, బాలా హిజమ్ నిగ్తోజమ్, అన్గామ్ సనామాటుమ్ కీలక పాత్రల్ని పోషించారు. మణిపూర్ జాతుల సంఘర్షణ, సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో బూంగ్ అనే బాలుడు తన కుటుంబాన్ని కలపడానికి చేసే ప్రయత్నం నేపథ్యంలో మానవీయ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల చిత్రాలను అధిగమించి 'బూంగ్' అవార్డును కైవసం చేసుకుంది. బూంగ్ 'బాఫ్టా' అవార్డును గెలుచుకోవడం పట్ల ప్రధాని నరేంద్రమోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది భారతీయ సృజనాత్మక కౌశలానికి దక్కిన గొప్ప గౌరవమని ఎక్స్ వేదికగా ఆయన చిత్రబృందాన్ని అభినందించారు.

## 'బ్లడీ రోమియో'తో రొమాన్స్?

ఒక్క భారీ హిట్ చాలు కథానాయికల జాతకం మారిపోవడానికి. బాలీవుడ్ హీరోయిన్ త్రిప్తి డిమ్రి విషయంలో అదే జరిగింది. 'యానిమల్' సినిమాతో ఈ భామ యువతరంలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. అంతకుముందు ఈ సొగసరి హిందీలో ఐదు చిత్రాల్లో నటించినా అంతగా గుర్తింపు రాలేదు. 'యానిమల్'తో ఒక్కసారిగా అగ్ర కథానాయికల జాబితాలో చేరిపోయింది. ప్రభాస్ 'స్పిరిట్' చిత్రం ద్వారా ఈ భామ తెలుగులో ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం త్రిప్తి డిమ్రి తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగం కాబోతున్నట్లు తెలిసింది. నాని కథానాయకుడిగా సుజిత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' పేరుతో ఓ చిత్రం తెరకెక్కబోతున్నది. ఇందులో త్రిప్తి డిమ్రిని కథానాయికగా ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే చిత్రబృందం ఆమెను సంప్రదించిందని, త్వరలో అధికారిక ప్రకటన ఉంటుందని చెబుతున్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103